# వాయిస్ ఆఫ్ ప్రజలు
VOICE OF PRAJALU
RNI No: TGTEL/25/A2649
Powered by Voice Today
ప్రజల గొంతుక - నిజం కోసం..
పేజీలు: 10 సంపుటి: 1, సంచిక : 1
తెలుగు దినపత్రిక
బుధవారం, ఏప్రిల్ 1, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఎన్నికల నియమావళి ఉల్లంఘన... టీవీకే అధినేత విజయ్‌పై ఈసీ కేసు





# ఇస్ఫహాన్‌పై అమెరికా దాడి

అణు, ఆయుధ కేంద్రాలపై అమెరికా బంకర్ బస్టర్ దాడులు

పర్షియన్ గల్ఫ్‌లో కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ ప్రతిదాడి

యుద్ధంలో అమెరికాకు మద్దతు తగ్గిస్తున్న యూరప్ దేశాలు

హర్మూజ్ సమస్య మధ్య యుద్ధం ముగింపు దిశగా ట్రంప్ ఆలోచనలు

శాంతి ప్రయత్నాలకు చైనా - పాకిస్థాన్ ఐదు అంశాల ప్రతిపాదన

దుబాయ్: పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఇరాన్‌లోని కీలక అణు కేంద్రాలున్న ఇస్ఫహాన్పై అమెరికా భారీ దాడులు జరిపింది. బంకర్ బస్టర్ బాంబులతో ఆయుధ నిల్వలున్న డిపోలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడంతో భారీ అగ్నిగోళాలు కనిపించాయి. ఇదే సమయంలో పర్షియన్ గల్ఫ్‌లో కువైట్‌కు చెందిన చమురు ట్యాంకర్‌పై ఇరాన్ ప్రతిదాడి చేసింది. ఈ దాడుల వల్ల ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రం అయ్యాయి. యుద్ధంలో అమెరికాకు మద్దతు విషయంలో యూరప్ దేశాలు వెనక్కి తగ్గుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. స్పెయిన్ తర్వాత ఇటలీ కూడా తమ గగనతలాన్ని, సైనిక స్థావరాలను అమెరికా వినియోగానికి నిరాకరించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇదిలా ఉండగా,

(మిగతా 2వ పేజీలో)

# 12,760 గ్రామాల్లో ప్రజాపాలన-ప్రగతి సమావేశాలు

ప్రజల సమస్యల గుర్తింపు, పరిష్కారానికి కార్యాచరణ

సీఎం సందేశంతో పాటు పథకాల వివరాల వెల్లడి

ప్రతి గ్రామంలో ఫిర్యాదు బాక్సుల ఏర్పాటు

అధికారులకు భట్టి, సీతక్క మార్గదర్శకాలు

గ్రామ పంచాయతీలకు రూ.619 కోట్ల విడుదల



హైదరాబాద్: ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించనున్నారు. మొత్తం 12,760 గ్రామాల్లో జరగనున్న ఈ సమావేశాల్లో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, రైతులు, యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు పాల్గొంటారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను సమగ్రంగా గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ఈ గ్రామసభల ప్రధాన ఉద్దేశంగా ప్రభుత్వం పేర్కొంది. ప్రతి గ్రామసభలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేకంగా ఫిర్యాదు బాక్సులు

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రంలో రోజుకు 55 టన్నుల ఎల్పీజీ లోటు: మంత్రి ఉత్తమ్

లక్షకు పైగా ఆటోలు ఎల్పీజీపై ఆధారపడుతున్నాయని వెల్లడింపు

ప్రైవేట్ బంకుల్లో అధిక ధరలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణ

ప్రభుత్వ బంకుల్లో 75, ప్రైవేట్‌లో 93 వరకు ధర

సరఫరా పెంచాలని కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్: తెలంగాణలో ఆటోలకు వినియోగించే ఎల్పీజీ తీవ్ర కొరత నెలకొనడంతో రవాణా సేవలు

(మిగతా 2వ పేజీలో)

## ఉన్నపళంగా కురిసిన వాన

# రైతులకు భారీ నష్టం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహా పలు జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు

జగిత్యాల జిల్లాలో 9 వేల ఎకరాల్లో పంటలకు తీవ్ర నష్టం

మామిడి, మొక్కజొన్న, వరి, నువ్వు పంటలు దెబ్బతిన్నాయి

నిజామాబాద్లో పసుపు దిగుబడులు వర్షానికి తడిసి నష్టం

వడగళ్ల వానల హెచ్చరికతో రైతుల్లో ఆందోళన

మరోవైపు 13 జిల్లాల్లో $40^{\circ}C$ పైగా ఉష్ణోగ్రతలు నమోదు



హైదరాబాద్: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉన్నపళంగా కురిసిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు రైతులకు భారీ నష్టాన్ని మిగిల్చాయి. ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గాలివాన బీభత్సం సృష్టించింది. జగిత్యాల జిల్లాలో 20 మండలాల పరిధిలో 126 గ్రామాల్లో సుమారు 9,393 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా వేశారు. మామిడి తోటలు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. దాదాపు 6,162 ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలాయి. అలాగే

(మిగతా 2వ పేజీలో)

## సీఆర్ పాటిల్ వ్యాఖ్యలు సీఎం రేవంత్ వ్యాఖ్యలతో సమానం

:: భారాస నేత టి. హరీశ్‌రావు

కాంగ్రెస్-భాజపా మధ్య "విడదీయలేని బంధం" ఉందని ఆరోపణ

అసెంబ్లీ సమావేశాలు హడావుడిగా ముగించారంటూ విమర్శలు

ప్రజా సమస్యలపై చర్చకు ప్రభుత్వం దూరమైందని ఆగ్రహం



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని భారాస నేత టి. హరీశ్‌రావు విమర్శించారు. ప్రాజెక్టులో లక్ష కోట్లు కొట్టుకుపోయాయని చెప్పడం హాస్యాస్పదమని, దీనికి అనుమతులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమేనని ఆయన గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిజంగా విఫలమైతే మల్లన్నసాగర్‌కు 25 టీఎంసీల నీళ్లు ఎలా చేరాయని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టు పనితీరును చూసేందుకు కాంగ్రెస్, భాజపా నేతలు కలిసి రావాలని సవాల్

(మిగతా 2వ పేజీలో)



## యుద్ధాన్ని కాంగ్రెస్ రాజకీయ లబ్ధికి కోసం వాడుకుంటోంది: ప్రధాని మోదీ

ప్రజల్లో భయం సృష్టించి పెట్రోల్ పంపుల వద్ద గందరగోళం కలిగించే ప్రయత్నమని విమర్శ

ఐక్యత అవసరమైన సమయంలో విభజన రాజకీయాలు చేస్తున్నారని వ్యాఖ్య

సంక్షోభ సమయంలో భారత్ స్థిరంగా నిలిచిందని ప్రధాని ధీమా

## ఆదాయపన్ను రిటర్న్స్ దాఖలు చేస్తే రేషన్ కట్టా?

::: తెలంగాణలో కలకలం

# కేబీఆర్ పార్కు పనులకు గ్రీన్‌సిగ్నల్

ట్రాఫిక్ సమస్య పరిష్కార పనులపై స్టేకు హైకోర్టు నిరాకరణ


ఎకో సెన్సిటివ్ జోన్‌లో అనుమతించిన పనులు కొనసాగొచ్చు

రోడ్లు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి అడ్డంకులు లేవని స్పష్టం

పిటిషనర్ల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచన

చెట్ల నరికే అంశంపై వివరాలతో రావాలని న్యాయస్థానం ఆదేశం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అదనపు కౌంటర్‌లు దాఖలు చేయమని ఆదేశం



హైదరాబాద్: నగరంలోని కేబీఆర్ పార్కు పరిసరాల్లో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం చేపడుతున్న పైవంతెనలు, అండర్‌పాస్‌లు తదితర పనులపై తక్షణం స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ ప్రాంతం పర్యావరణ సున్నిత ప్రాంతంగా (ఎకో సెన్సిటివ్ జోన్)

(మిగతా 2వ పేజీలో)

# 12,760 గ్రామాల్లో ప్రజాపాలన-ప్రగతి సమావేశాలు

ఏర్పాటు చేయనున్నారు. గ్రామసభల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రతి గ్రామంలో ఒకే విధానంలో కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సభ ప్రారంభంలో ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి, ఆ తర్వాత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాల లబ్ధిదారుల జాబితాలను సభలో చదవాలని తెలిపారు. జూన్ 2 నుంచి అమలు కానున్న జీవిత బీమా పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాల వివరాలను తెలియజేయాలని సూచించారు. గ్రామాలకు విడుదలైన నిధుల వివరాలను కూడా ప్రజల ముందుంచాలని భట్టి పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా అధికారులకు విస్తృత ప్రచారం నిర్వహించి గ్రామస్థులందరూ సభలకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల కింద తెలంగాణ రాష్ట్రానికి రూ.619.85 కోట్లను విడుదల చేసింది. ఇంకా రూ.వెయ్యి కోట్లు విడుదల కావాల్సి ఉందని అధికారులు వెల్లడించారు.



# ఆదాయపన్ను రిటర్న్స్ దాఖలు చేస్తే రేషన్ కట్టా?.. తెలంగాణలో కలకలం

"మీకు రేషన్‌కార్డు ఉందా? ఐటీ రిటర్న్స్ ఫైల్ చేశారా? వార్షికాదాయం రూ.6 లక్షల కంటే ఎక్కువ చూపించారా? అయితే మీ కార్డు రద్దవుతుంది".. ప్రస్తుతం తెలంగాణలోని గ్రామాల్లో ఈ ప్రచారం లబ్ధిదారులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. స్వయంగా గ్రామ పరిపాలన అధికారులే (జీపీవోలు) ఆదాయపన్ను శాఖ నుంచి వచ్చిన వివరాల ఆధారంగా విచారణ చేస్తుండటంతో ఈ గందరగోళం నెలకొంది. ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాకపోయినా, క్షేత్రస్థాయిలో విచారణ వేగంగా జరుగుతుండటం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.01 కోట్ల రేషన్ కార్డులు ఉండగా, వీటిపై 3.25 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం కోసమే కాకుండా ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలకు ప్రామాణికంగా ఉంది. అయితే, తాజాగా ఐటీ రిటర్న్స్ దాఖలు చేసిన వారిని లక్ష్యంగా చేసుకుని విచారణ జరుగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 30,186 మంది, సిద్దిపేట జిల్లాలో 14,200 మందిపై అధికారులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంఖ్య లక్షల్లో ఉంటుందని అంచనా. అయితే, ఆదాయపన్ను చెల్లించేవారికి, కేవలం రిటర్న్స్ దాఖలు చేసేవారికి మధ్య స్పష్టమైన తేడా ఉంది. రుణాలు పొందడం కోసం, టీడీఎస్ రీఫండ్ క్లెయిమ్ చేసుకోవడం కోసం చాలామంది తక్కువ ఆదాయం ఉన్నప్పటికీ ఐటీఆర్ ఫైల్ చేస్తుంటారు. చిన్న వ్యాపారులు సైతం యూపీఐ లావాదేవీల వల్ల కట్ అయిన పన్నును తిరిగి పొందడానికి రిటర్న్స్ దాఖలు చేస్తారు. ఈ తేడాను పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం రిటర్న్స్ దాఖలు చేసిన వారందరినీ ఒకే గాటన కట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




# టెక్ దిగ్గజం ఒరాకిల్‌లో భారీ లేఆఫ్‌లు.. ఈ-మెయిల్‌తో ఉద్యోగాలకు మంగళం!

ప్రముఖ క్లౌడ్ టెక్నాలజీ సంస్థ ఒరాకిల్ ప్రపంచవ్యాప్తంగా భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించే ప్రక్రియను ప్రారంభించింది. మంగళవారం ఉదయాన్నే అనేకమంది ఉద్యోగులకు ఈ-మెయిల్స్ పంపి, వారి ఉద్యోగాలను రద్దు చేస్తున్నట్లు తెలియజేసింది. ఈ పరిణామం టెక్ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. అమెరికాలో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటల నుంచే ఉద్యోగులకు ఈ-మెయిల్స్ రావడం మొదలైంది. "సంస్థ ప్రస్తుత వ్యాపార అవసరాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, సంస్థాగత మార్పులలో భాగంగా మీ పాత్రను తొలగించాలని నిర్ణయించాం. దీని ఫలితంగా, ఈ రోజే మీకు చివరి పనిదినం" అని ఆ మెయిల్‌లో ఒరాకిల్ స్పష్టంగా పేర్కొంది. త్వరలోనే కంప్యూటర్, ఈ-మెయిల్, ఫైల్స్ యాక్సెస్‌ను నిలిపివేస్తామని, ఆ తర్వాత లాగిన్ కావడం సాధ్యం కాదని కూడా తెలిపింది. కంపెనీకి చెందిన రహస్య సమాచారాన్ని కాపీ చేయడం లేదా డౌన్‌లోడ్ చేయడం నిషేధమని ఉద్యోగులను హెచ్చరించింది. నివేదికల ప్రకారం, ఒరాకిల్ సుమారు 20,000 నుంచి 30,000 మంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉంది. ఇది కంపెనీ మొత్తం సిబ్బందిలో దాదాపు 18 శాతానికి సమానం. టెర్మినేషన్ పత్రాలపై సంతకం చేసిన వారికి సెవరెన్స్ ప్యాకేజీ అందిస్తామని, దీని వివరాలను వ్యక్తిగత ఈ-మెయిల్ ఐడీలకు పంపుతామని కంపెనీ వెల్లడించింది. 2025 మే నాటికి కంపెనీలో దాదాపు 1,62,000 మంది ఉద్యోగులు ఉన్నారు.




# ఎన్నికల నియమావళి ఉల్లంఘన... టీవీకే అధినేత విజయ్‌పై ఈసీ కేసు

ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ ప్రముఖ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్‌పై ఎన్నికల సంఘం కేసు నమోదు చేసింది. ఒక బహిరంగసభలో ఎన్నికల నిబంధనలను అతిక్రమించారని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెరవల్లూర్ పోలీస్ స్టేషన్‌లో ఈకేసు నమోదైంది. బీఎన్ఎస్ 2023, 126(2), బీఎన్ఎస్ సెక్షన్ 189 (2), 223 బీఎన్ఎస్ 3(ఏ) మరియు 3(5) ల కింద పెరవల్లూర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. తమిళనాడులో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీవీకే అధినేత విజయ్ రాష్ట్రమంతా విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇటీవల ఒక బహిరంగ సభ సందర్భంగా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఈసీ ఆరోపించింది. అధికారుల అనుమతి లేకుండా సభలో ఏకంగా 30 లౌడ్ స్పీకర్లు ఉపయోగించారని, అలాగే 5,000 మందికి మించి ప్రజలు సభకు హాజరయ్యారని, దీనితో ప్రజలకు అసౌకర్యం కలిగించారని ఆరోపిస్తూ ఈసీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే, రోడ్లు బ్లాక్ చేయడం, అంబులెన్స్‌కు దారి ఇవ్వకపోవడం, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వంటి అంశాల్ని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో విజయ్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. విజయ్‌తోపాటు సభకు హాజరైన పార్టీ కార్యకర్తల్ని కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు.



# ఇండిగో ఎయిర్ లైన్స్‌కు నూతన సీఈవో

భారతదేశపు అతిపెద్ద విమానయాన సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ (ఇండిగో) నూతన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఏవియేషన్ రంగ నిపుణుడు విలియం వాల్ష్ నియమితులయ్యారు. ఈ మేరకు నిన్న ఇండిగో బోర్డు అధికారికంగా ప్రకటించింది. పీటర్ ఎల్బర్స్ రాజీనామాతో ఖాళీ అయిన ఈ పదవిని వాల్ష్ భర్తీ చేయనున్నారు. ప్రస్తుతం ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ) డైరెక్టర్ జనరల్‌గా పనిచేస్తున్న విలియం వాల్ష్, జులై 31న ఆ పదవి నుంచి వైదొలగనున్నారు. అనంతరం, ఆగస్టు 3 నాటికి ఆయన ఇండిగో సీఈవోగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. అయితే, ఈ నియామకానికి భారత పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి భద్రతాపరమైన అనుమతులు లభించాల్సి ఉంది. గతంలో వాల్ష్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ (ఐఏజీ), బ్రిటిష్ ఎయిర్‌వేస్, ఎయిర్ లింగస్ వంటి ప్రఖ్యాత సంస్థలకు సీఈవోగా పనిచేసి, వాటిని విజయవంతంగా నడిపించిన అపార అనుభవం ఉంది. విలియం వాల్ష్ నియామకం పట్ల ఇండిగో చైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా, ఎండీ రాహుల్ భాటియా హర్షం వ్యక్తం చేశారు. వాల్ష్ అనుభవం, నాయకత్వ పటిమ ఇండిగోను తదుపరి వృద్ధి దశకు తీసుకువెళ్తాయని వారు విశ్వాసం ప్రకటించారు. ఇండిగోకు నాయకత్వం వహించే అవకాశం రావడం పట్ల తాను సంతోషంగా ఉన్నానని విలియం వాల్ష్ తెలిపారు.



# కరీంనగర్ జిల్లా హత్య కేసులో 15 మందికి జీవిత ఖైదు

కరీంనగర్ : ఒక వ్యక్తి హత్య కేసులో 15 మంది నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శివకుమార్ తీర్పు వెలువరించారు. మరో నిందితుడు మైనర్ కావడంతో అతడిపై బాలనేరస్థుల న్యాయస్థానంలో విచారణకు అనుమతించింది. చేపలు పట్టే విషయంలో ఏడేళ్ల క్రితం జరిగిన ఘర్షణ హత్యకు దారితీసింది. కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన బొజ్జ తిరుపతి గ్రామ మత్స్యకార సంఘం అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చెరువుల వివాదంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన వ్యక్తులు అతడిని హత్య చేశారు. రాళ్లతో దాడి చేసి, కండువాను మెడకు బిగించి హతమార్చారు. ఈ ఘటన 2019 ఏప్రిల్ 19న జరిగింది. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం 15 మంది నిందితులకు జీవితఖైదుతో పాటు రూ.1,500 చొప్పున జరిమానా విధించింది.

# పలు దేశాల్లో నిషేధం.. భారత్ అనుమతులు... ఇరాన్ 'మహాన్ ఎయిర్' కథేంటి!




ఇరాన్‌లోని మష్హద్ విమానాశ్రయంపై ఇటీవల జరిగిన వైమానిక దాడి, ప్రపంచవ్యాప్తంగా వివాదాస్పదంగా మారిన మహాన్ ఎయిర్‌లైన్‌ను మరోసారి వార్తల్లోకి తెచ్చింది. ఈ దాడిలో దెబ్బతిన్న తమ విమానం, భారత్ అందించిన వైద్య సామగ్రిని స్వీకరించేందుకు ఏప్రిల్ 1న ఢిల్లీకి రావాల్సి ఉందని ఇరాన్ అధికారులు ప్రకటించారు. ఈ ఘటనతో, అనేక దేశాలు నిషేధించిన ఈ ఎయిర్‌లైన్‌కు భారత్ ఎందుకు అనుమతి ఇస్తోందనే చర్చ మళ్లీ మొదలైంది. అమెరికా ఈ దాడిని ధృవీకరించనప్పటికీ, ఇరాన్ దీనిని 'యుద్ధ నేరం'గా అభివర్ణించింది. 1991లో స్థాపించబడిన మహాన్ ఎయిర్, ఇరాన్‌కు చెందిన తొలి ప్రైవేట్ ఎయిర్‌లైన్. అయితే, ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ)కు చెందిన 'కుద్స్ ఫోర్స్'కు సైనిక, ఆర్థిక సహకారం అందిస్తోందనే ఆరోపణలతో 2011లో అమెరికా దీనిపై కఠిన ఆంక్షలు విధించింది. ఆయుధాలు, సైనికులను సిరియా వంటి ప్రాంతాలకు తరలిస్తోందని ఆరోపిస్తూ జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ వంటి యూరప్ దేశాలు కూడా దీనిపై నిషేధం విధించాయి. ఇటీవల రష్యాకు డ్రోన్లు సరఫరా చేసిందనే కారణంతో యూరోపియన్ యూనియన్ ఆంక్షలను మరింత కఠినతరం చేసింది. సౌదీ అరేబియా సైతం భద్రతా కారణాలతో దీనిని నిషేధించింది. అయితే, ఇన్ని ఆరోపణలు, నిషేధాలు ఉన్నప్పటికీ భారత్ మాత్రం మహాన్ ఎయిర్‌పై పూర్తి నిషేధం విధించలేదు. మానవతా సాయం, అత్యవసర తరలింపుల వంటి ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే 'కేస్-బై-కేస్' పద్ధతిలో అనుమతిస్తోంది. కోవిడ్-19 సమయంలో ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించడానికి, వైద్య నమూనాలను రవాణా చేయడానికి ఈ ఎయిర్‌లైన్ సేవలను ఉపయోగించుకుంది. భారత్ ఈ వైఖరి తీసుకోవడం వెనుక ఇరాన్‌తో ఉన్న వ్యూహాత్మక సంబంధాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇంధన ఒప్పందాలు, చాబహార్ పోర్టు అభివృద్ధి వంటి అంశాలలో ఇరాన్... భారత్‌కు ముఖ్యమైన భాగస్వామి. ఈ నేపథ్యంలో, పశ్చిమ దేశాల భద్రతా ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటూనే, మానవతా దృక్పథం, వ్యూహాత్మక ప్రయోజనాల కోసం భారత్ ఒక సమతుల్య విధానాన్ని అనుసరిస్తోంది. విద్యార్థులు, యాత్రికులను రవాణా చేసే ఈ విమానయాన సంస్థపై ఉన్న తీవ్ర ఆరోపణల నేపథ్యంలో, భారత్ దానితో సంబంధాలను పరిమిత స్థాయిలో కొనసాగించడం గమనార్హం.

## ఇస్ఫహాన్‌పై అమెరికా దాడి

డొనాల్డ్ ట్రంప్ యుద్ధాన్ని త్వరలో ముగించే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. హర్మూజ్ జలసంధి పూర్తిగా తెరవకపోయినా సైనిక చర్యలను తగ్గించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇరాన్ యురేనియం నిల్వలను స్వాధీనం చేసుకోవడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే ఇరాన్ సైనిక మౌలిక సదుపాయాలకు గట్టి దెబ్బతీసినట్లు తెలిపారు. ఇరాన్ దాడులకు ముందుగా యురేనియంను భూగర్భ కేంద్రాలకు తరలించినట్లు ఉపగ్రహ చిత్రాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు అమెరికా తయారు చేసిన రీపర్ డ్రోన్‌ను ఇరాన్ కూల్చివేసినట్లు సమాచారం. పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పేందుకు చైనా మరియు పాకిస్థాన్ ఐదు అంశాల ప్రతిపాదనను ముందుకు తెచ్చాయి. తక్షణ కాల్పుల విరమణ, చర్చల ప్రారంభం, పౌర రక్షణ, నౌకాయాన భద్రత, అంతర్జాతీయ ఒప్పందాల గౌరవం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. మొత్తానికి, పశ్చిమాసియా యుద్ధం మరింత ఉగ్రరూపం దాల్చుతుండగా, ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్నాయి.

## సీఆర్ పాటిల్ వ్యాఖ్యలు సీఎం రేవంత్ వ్యాఖ్యలతో సమానం

విసిరారు. కేంద్ర మంత్రి వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డి మాటలతో పోలి ఉన్నాయని, ఇది కాంగ్రెస్-భాజపా పార్టీల మధ్య ఉన్న సన్నిహిత సంబంధానికి నిదర్శనమని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపైనా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన చోట ప్రభుత్వం చర్చకు ముందుకు రాలేదని, 19 సమస్యలపై నోటీసులు ఇచ్చినా స్పందించలేదని విమర్శించారు. కేరళ ఎన్నికల ప్రచారం కోసం అసెంబ్లీని హడావుడిగా ముగించారని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. మంత్రి పొంగులేటి అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని కూడా విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై తమ పోరాటం కొనసాగుతుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో రోజుకు 55 టన్నుల ఎల్పీజీ లోటు: మంత్రి ఉత్తమ్

దెబ్బతింటున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు కేంద్ర చమురు, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురీకి లేఖ రాస్తూ రాష్ట్ర పరిస్థితిని వివరించారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 55 టన్నుల గ్యాస్ లోటు ఏర్పడుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో సుమారు లక్ష ఆటోలు ఎల్పీజీపై నడుస్తున్నాయని, సరఫరా లోపం వల్ల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలు పరిమిత స్థాయిలో మాత్రమే ఔట్‌లెట్లు నిర్వహిస్తుండగా, ప్రైవేట్ సంస్థలు ఎక్కువ వాటాతో మార్కెట్‌ను నియంత్రిస్తున్నాయని చెప్పారు. గ్యాస్ కొరత కారణంగా ప్రైవేట్ బంకుల్లో ధరలు విపరీతంగా పెరిగాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బంకుల్లో లీటరుకు ?75 ఉండగా, ప్రైవేట్ ఔట్‌లెట్లలో ?93 వరకు వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఈ పరిస్థితిని నియంత్రించేందుకు ఆటో గ్యా+ సరఫరాను పెంచాలని, ధరల నియంత్రణపై కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఉన్నపళంగా కురిసిన వాన రైతులకు భారీ నష్టం


మొక్కజొన్న, వరి, నువ్వు, కూరగాయల పంటలు కూడా నష్టపోయాయి. వానతో పాటు వడగళ్ల కారణంగా పంటలు నేలవాలగా, కోత దశలో ఉన్న వరి గింజలు రాలిపోయాయి. రైతులు ఉడికించి ఆరబెట్టిన వ్యవసాయ ఉత్పత్తులు కూడా తడిసి నష్టపోయాయి. ఇక నిజామాబాద్లో వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు దిగుబడులు వర్షానికి తడిశాయి. ఆకస్మికంగా కురిసిన వానతో రైతులు సరైన రక్షణ చర్యలు తీసుకోలేకపోయారు. మరోవైపు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కూడా అధికంగా నమోదయ్యాయి. 13 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా వేడి నమోదు కావడంతో వాతావరణ పరిస్థితులు మరింత తీవ్రమయ్యాయి. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం వచ్చే మూడు రోజుల పాటు వడగళ్ల వానలు, ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశముంది. దీంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## యుద్ధాన్ని కాంగ్రెస్ రాజకీయ లబ్ధికి కోసం వాడుకుంటోంది: ప్రధాని మోదీ

థరద్: పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఏర్పడిన సంక్షోభ పరిస్థితులను రాజకీయ లబ్ధికి వినియోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తూ పెట్రోల్ పంపుల వద్ద బారులు తీరేలా చేసి శాంతి భద్రతలకు భంగం కలిగించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. దేశం మొత్తం ఐక్యంగా నిలవాల్సిన సమయంలో విభజన రాజకీయాలకు కాంగ్రెస్ పాల్పడుతోందని మండిపడ్డారు. గుజరాత్‌లోని వావ్--థరాద్‌లో నిర్వహించిన సభలో మాట్లాడిన ప్రధాని, ప్రపంచం మొత్తం యుద్ధ ప్రభావంతో అస్థిరతను ఎదుర్కొంటున్నప్పటికీ భారత్ దృఢంగా నిలిచిందని తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరుగుతున్నా, ఆ ప్రభావం ప్రజలపై పడకుండా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. భారత్ ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కోగలదన్న నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ, ప్రజల ఐక్యతే దేశానికి ప్రధాన బలం అని మోదీ పేర్కొన్నారు.

## కేబీఆర్ పార్కు పనులకు గ్రీన్‌సిగ్నల్

ఉన్నప్పటికీ, ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన రోడ్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం అనుమతించిన పనుల పరిధిలోనే వస్తాయని స్పష్టం చేసింది. పర్యావరణ సున్నిత ప్రాంతాల్లో మైనింగ్, ఆనకట్టలు, భారీ నిర్మాణాలపై నిషేధం ఉన్నప్పటికీ, ప్రజావసరాలకు సంబంధించిన రవాణా సదుపాయాల అభివృద్ధి పనులకు ఆ నిబంధనలు వర్తించవని కోర్టు పేర్కొంది. అయితే, పనులు చేపడుతున్న సమయంలో పిటిషనర్ల అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. నిర్మాణాల కోసం చెట్లను నరికివేస్తున్నారా? అటవీ ప్రాంతానికి నష్టం జరుగుతోందా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని పిటిషనర్లను ప్రశ్నించింది. కేబీఆర్ పార్కు వద్ద భారీ నిర్మాణాలను వ్యతిరేకిస్తూ పర్యావరణవేత్తలు 2021లో ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తూ, హైకోర్టు పూర్వ ఉత్తర్వులకు అనుగుణంగానే పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో, పనుల ప్రస్తుత పరిస్థితిపై పూర్తి వివరాలతో అదనపు కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు మరింత సమాచారం సమర్పించాలని సూచించింది.





## వైభవంగా సుబ్రహ్మణ్య స్వామి
# ఆలయ 8వ వార్షికోత్సవం

**వేదమంత్రోచ్ఛారణల మధ్య కన్నుల పండువగా**

**శ్రీవల్లిదేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారల కల్యాణం.....**

నాగారం, మార్చి 31:-(వాయిస్ టుడే) శ్రీ వల్లిదేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయం 8వ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. నాగారం డివిజన్ ఈస్ట్ గాంధీనగర్ రోడ్ నెంబర్ 5 లో వేంచేసియున్న శ్రీ వల్లిదేవసేన సుబ్రహ్మణ్య స్వామి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కల్యాణాన్ని మంగళవారం రుత్వికులు వేద మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి కళ్యాణ తంతు వందలాది మంది భక్తుల భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. అంతకు ముందు ఆలయంలో వేంచేసియున్న శ్రీ వల్లిదేవసేన సుబ్రహ్మణ్య స్వామి, మల్లిఖార్జన స్వామి, విజయ దుర్గదేవి, విఘ్నేశ్వరుడి మూలవర్యులకు పంచామృతాలతో అభిషేకం అత్యంత భక్తి శ్రద్ధలతో రుత్వికుల వేదఘోష మధ్య ఆలయ కమిటి ప్రతినిధులు, భక్తులు స్వయంగా అభిషేకాలు నిర్వహించారు. హోమాధి కార్యక్రమాల అనంతరం శ్రీ వల్లిదేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారల కల్యాణ తంతును వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం స్వామి వారలకు మహానివేదన చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసారు, ఈ సందర్భంగా ఆలయం కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాదిరెడ్డి వెంకటరెడ్డి, ఆలయ కమిటీ కోశాధికారి జివికె మూర్తి, కమిటీ సభ్యులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## కీసరగుట్టలో శ్మశాన వాటిక వద్ద పచ్చదనం, పరిశుభ్రత

నాగారం, మార్చి 31:-(వాయిస్ టుడే): కీసర లో శామీర్ పేట వెళ్లే రహదారి పక్కన యాదవ్ సంఘం స్మశాన వాటిక మంగళవారం పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాని నిర్వహించారు. శ్మశాన వాటిక ఎదురుగా చెత్త వేయరాదని, పర్యావరణాన్ని కాపాడదాంమని పేర్కొంటూ అక్కడ పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా అక్కడ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కీసరకు చెందిన పలు పార్టీ ల నాయకులు, మున్సిపల్ కార్మికులు పర్యావరణం కాపాడుకుందాం మొక్కలు పెంచుదాం, అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు.



## ఉప్పల్ కూరగాయల మార్కెట్‌లో స్వచ్ఛమైన మంచినీరు

**రూ.11 లక్షలతో ప్యూరీఫైడ్ వాటర్ ఫిల్టర్ ఏర్పాటు**

**ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**

నాగారం, మార్చి 31:-(వాయిస్ టుడే) గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో స్వచ్ఛమైన మంచినీరు సరఫరాకు వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసినట్లు ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ లోని చిరు వ్యాపారులకు, వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ మంచినీటి శుద్ధి యంత్రంను చిరు వ్యాపారులతో కలిసి ఆమె మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ మార్కెట్ కు వచ్చిన సమయంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఇక్కడి చిరు వ్యాపారులు కోరారని రజిత పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. ఈమేరకు రూ.11 లక్షల నిధులతో దీనిని ఏర్పాటు చేశామన్నారు. ఇదే కాకుండా దీని నిర్వహణను సైతం పొదుపు సంఘాల మహిళలకు అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, నోముల సురేష్ మేశెట్టి రాఘవేంద్ర గుప్తా, బుసం రఘునాథ్ రెడ్డి, సేటు, పూజారి హనుమంతు, తుమ్మల రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్,రాజు, హనుమంత్ రెడ్డి, దేవేందర్, బాలరాజు, జనగామ జయ లక్ష్మి, గుండెల్లి అనిత, కొండమడుగు రేణు రాధా, పూల లక్ష్మి, వీర మని,మహేహశ్వరి, హేమలత గారు, కవిత గారు,తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు (సీఎంర్ఫ్ ) చెక్కులు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ మార్చ్ 31(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్ ) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంర్ఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.నిజాంపేట్, రాజీవ్ గృహ కల్ప వాసులు విజయ ఏనుగుల రూ.19,000/-బాచుపల్లి వాసులు, వాసుదేవ రెడ్డి పోలీస్ రూ. 60,000/- , రాజేశ్వర్ రెడ్డి అడ్డు రూ. 60,000/- , పోచారం కీర్తి రూ. 44,500/- సూరారం వాసులు యలం వినోదా రూ. 60,000/-. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిశ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంచందర్, నర్సింహా గౌడ్, కొలన్ జీవం రెడ్డి, సీత రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బల్ రెడ్డి, లక్ష్మణ్, పోచారం ప్రభాకర్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనునిత్యం ప్రజా శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్ మార్చ్ 31(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ & కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 31(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లికెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రఫియా బేగం, కోటిరెడ్డి, గుడిపల్లి శిరీష, సుబ్బారావు, లలిత, గుత్తి నాగభూషణం గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఈరోజు తన నివాసం వద్ద మూడు లక్షల యాభై వేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రివర్యులు దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు..ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో



పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలు మరియు శోభాయాత్రలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ అందజేసి ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, మాజీ కార్పోరేటర్ ఏనుగు శ్రీనివాసరెడ్డి, మోటె శ్రీనివాస్ యాదవ్, గుమస్తా మధుసూదన్, సుజాత, సుధాకర్, మరియు జహంగీర్, రఘు గౌడ్, బురాన్, బాల్ రెడ్డి మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు రూ.కోటి 29 లక్షల నిధులు మంజూరు

నాగారం, మార్చి31:-(వాయిస్ టుడే): ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో పలు కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో అయా కాలనీల వాసులకు నిధుల విడుదల ప్రొసీడింగ్స్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి మంగళవారం అందజేశారు. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయనీ, ఏకంగా రూ.1కోటి 29 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నిధుల మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికీ ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్న మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. కాగా త్వరలోనే మిగతా కాలనీలలో అభివృద్ధి పనులకు కూడా భారీ నిధులను మంజూరు చేయించనున్నట్లు పరమేశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

మేడ్చల్ మల్కాజ్గిరి కార్పొరేషన్ లోనే వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా తెలిపారు. మంజూరైన నిధులతో చేపట్టబోయే పనుల వివరాలు ఆయన వివరించారు. రామంతాపూర్ బాగాయత్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లోని సత్యానగర్ కాలనీ, లో రూ.24 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం. లక్ష్మి శ్రీకాంత్ నగర్ కాలనీ లో రూ.41 లక్షల తో అండర్ డ్రైనేజీ నిర్మాణం.

వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ రూ.16 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ బాలకృష్ణ నగర్ లో రూ.48 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కొరకు మంజూరు అయిన నిధులతో నాలుగు కాలనీల అసోసియేషన్ ల సహకారంతో ఈ పనులు త్వరలోనే చేపడుతామన్నారు. ఈ కార్యక్రమం లో సత్యానగర్,బాలకృష్ణ నగర్,శ్రీనగర్ కాలనీ,లక్ష్మి శ్రీకాంత్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## నాగారం డివిజన్‌లో వైభవంగా బంగారు మైసమ్మ అమ్మవారి దశమ వార్షికోత్సవం

నాగారం, మార్చి 31:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్‌లోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి దశమ వార్షికోత్సవ మహోత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా కొనసాగుతున్నాయి. సంప్రదాయ అలంకరణలతో అలరారుతున్న ఆలయం భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తోంది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి ఆలయాన్ని మంగళవారం సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ వేడుకల్లో మాజీ కౌన్సిలర్లు గూడూరు ఆంజనేయులు గౌడ్, పంగ హరి బాబులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఎ. మల్లేష్, కె. లింగం, ఎ. ఉషయ్య, ఎ. ఆంజనేయులు, పంగ శ్రీహరి, పరమేష్, ఎ. బాబు తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ, బంగారు మైసమ్మ అమ్మవారి కటాక్షంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక మహోత్సవాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు భక్తి భావంతో నిర్వహించబడుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటూ భక్తి పరవశంలో మునిగిపోతున్నారు. ఈ ఉత్సవాలతో నాగారం డివిజన్ అంతటా ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరుస్తోంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రముఖులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారు.



## మాకు న్యాయం జరిగే వరకు వదిలిపెట్టం

**అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణానికి అధికారుల అండదండలు.....**

**ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోని డిప్యూటీ కమిషనర్....**

**భూ బాధిత కుటుంబ సభ్యులు.....**

నాగారం, మార్చి 31:-(వాయిస్ టుడే) కీసర మండల రెవెన్యూ పరిధిలోని కుందన్ పల్లి గ్రామం సర్వే నెం. 68లో 5 ఎకరాల భూమి ఉండేదని అట్టి భూమిని ఓ వ్యక్తి కబ్జా చేసి ఇతరులకు విక్రయించాడని, ఆ భూమి తమదంటూ చనిపోయిన దశరథం భార్య, కూతుర్లు సోమవారం విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి భూమిలో ఎంఎంసీ నుండి గాని, మున్సిపల్ నుంచి గాని ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారని, ఈ అక్రమ నిర్మాణాల పై కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు పనులు నిలిపివేయాలని ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకుండా నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అట్టి భూమిపై మేడ్చల్ జిల్లా కోర్టులో దావా కూడా వేశామని, కోర్టు లో కేసు పెండింగ్‌లో ఉండగా అధికార పార్టీ నాయకులతో అధికారులు కుమ్మక్కయ్యి ఫార్మ్ హౌస్ నిర్మాణ పనులు యధావిధిగా కొనసాగుతున్నాయని వాపోయారు. ఉన్నతాధికారులు మా సమస్యను పట్టించుకొని పరిష్కారం చేయాలని కోరారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం 1 ఏప్రిల్ 2026



## ఉప్పల్ నారపల్లి కారిడార్‌కు ఉప్పల్ దివంగత నేత బండారి రాజిరెడ్డి పేరు పెట్టడం సంతోషకరం

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ నారపల్లి కారిడార్ కు ఉప్పల్ తొలి శాసనసభ్యులు బండారి రాజిరెడ్డి పేరు పెట్టడం చాలా సంతోషదాయకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. ఒక నిజాయితీ గల నిస్వార్ధ నాయకుడు బండారి రాజిరెడ్డి వారు వారి కుటుంబం సుమారు 50 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీకి ఎన్ని లేని సేవ చేయడం జరిగిందన్నారు. వారు కాప్రా తొలి మున్సిపల్ చైర్మన్ గా సేవలందించడం జరిగిందని, అలాగే ఉప్పల్ తొలి శాసనసభ్యులుగా సేవలందించడం జరిగిందని, అలాగే ఎంతోఅత్యున్నతమైన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా సేవలందించడం జరిగిందన్నారు. అలాంటి గొప్ప నాయకుడి పేరు కారిడార్ కు పెట్టడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బండారి కుటుంబానికి జీవిత కాలం గుర్తుండే జ్ఞాపికను ఇవ్వడమేనన్నారు.బండారి రాజిరెడ్డి సొంత తమ్ముడు నేడు బారాస పార్టీ నుండి ఉప్పల్ శాసనసభ్యులుగా ఉన్నా కూడా ముఖ్యమంత్రి ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా,ఇచ్చిన మాట ప్రకారం కారిడార్కు రాజిరెడ్డి పేరు పెట్టడం, రాజిరెడ్డి కుటుంబం ఎప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గుర్తుంచుకుంటుందన్నారు. కారిడార్కు మా అన్న పేరు రావాలని బండారి లక్ష్మారెడ్డి చేసిన కృషి దగ్గర నుండి చూసిన వ్యక్తిగా నేను రాజిరెడ్డి లాంటి గొప్ప నాయకుడి లక్షణాలు ఉనికిపుచ్చుకున్న మరో గొప్ప నాయకుడు మన బండారి లక్ష్మారెడ్డి అన్నారు.తన అన్న అడుగుజాడల్లో నడుస్తూ తన అన్న ఆసియా సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తూ నిజాయితీగా నిస్వార్ధ సేవలందిస్తున్న గొప్ప నాయకుడు మన బండారి లక్ష్మారెడ్డి.బండారి రాజి రెడ్డి కి నిజమైన నివాళి ఈరోజు తన తమ్ముడు కష్టపడి ప్రభుత్వాన్ని ఒప్పించి ఇంత పెద్ద కారిడార్కు వారి అన్న పేరు పెట్టేలా కృషి చేయడం నిజంగా రాజి రెడ్డి చేసుకున్న పుణ్యమే లక్ష్మారెడ్డి తమ్ముడు ఉండడం సంతోషకరమన్నారు.



## అంతరిక్ష పరిశోధనల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి

**ఘనంగా 'యుఫోరియా - 2026' ముగింపు వేడుకలు**

**ఇస్రో ఔట్రీచ్ యాక్టివిటీ హెడ్ డాక్టర్ ఆర్.శ్రీనివాస్**

హైదరాబాద్, మార్చి 31: ఆధునిక సాంకేతికతలు, అంతరిక్ష పరిశోధనల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోని దేశ ప్రగతికి తోడ్పడాలని ఇస్రో ఔట్రీచ్ యాక్టివిటీ హెడ్ డాక్టర్ ఆర్.శ్రీనివాస్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. బర్కత్ పుర లోని అవంతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 'యుఫోరియా 2026' ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని అవంతి విద్యా సంస్థల సావనీర్ ను విడుదల చేశారు. ఇస్రోలో ఉన్న అపారమైన అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. వివిధ రకాల ఉపగ్రహాలు, వాటి అనువర్తనాలను విద్యార్థులకు వివరించారు. హైదరాబాద్ లోని అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల వార్షికోత్సవం 'యుఫోరియా-2026' ముగింపు వేడుకలు మంగళవారం ఉత్సాహంగా, ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి అవంతి ఇన్స్టిట్యూట్స్ సెక్రటరీ డాక్టర్ ప్రియాంక స్వాగతోపన్యాసం చేశారు. విచ్చేసిన అతిథులకు, అధ్యాపకులకు, విద్యార్థులకు ఆమె సాదర స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన టీజీసీహెచ్ వైస్ చైర్మన్-2 ప్రొఫెసర్ ఎస్.కె. మహమూద్ ప్రసంగిస్తూ.. మానవ పరిణామ క్రమం గురించి, అలాగే ఆధునిక అభివృద్ధిలో ఎనర్జీ ట్రాన్స్ఫర్మేషన్ (శక్తి పరివర్తన) ప్రాముఖ్యతను వివరించారు. అవంతి ఇన్స్టిట్యూట్ తన నిరంతర పురోగతి మరియు అకడమిక్ నైపుణ్యంతో త్వరలోనే యూనివర్సిటీ హోదాను సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎస్ఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఓ.బి.వి. రమణయ్య మాట్లాడుతూ.. నూతన ఆవిష్కరణలు, రోబోటిక్స్ వంటి అధునాతన వ్యవస్థల రూపకల్పనలో గణితశాస్త్రం ఉదాహరణలతో సహా వివరించారు. ఉపయోగాలను అవంతి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఎం. శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎల్లప్పుడూ క్రమశిక్షణతో, నిలకడగా శ్రమించాలని సూచించారు. అనంతరం విచ్చేసిన అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. విద్యార్థుల్లో ఎంతో స్ఫూర్తిని, ఉత్సాహాన్ని నింపుతూ 'యుఫోరియా-2026' ముగింపు వేడుకలు జయప్రదంగా ముగిశాయి. కార్యక్రమంలో టీజీసీహెచ్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె.మహమూద్, అవంతి విద్యా సంస్థల చైర్మన్ ఎం. శ్రీనివాస్ రావు, డాక్టర్ ప్రియాంక, ప్రొఫెసర్ ఓబివి రమణయ్య, డాక్టర్ వై. జయప్రద, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా గానుగపాటి సూర్యనారాయణ శర్మ



నాచారం (వాయిస్ టుడే): బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా గానుగపాటి సూర్యనారాయణ శర్మ నియామకమయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం రాజ్యసభ సభ్యులు ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం సూర్యనారాయణ శర్మ మాట్లాడుతూ. రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు బిజెపి వైపు ఉన్నారని త్వరలోనే కాషాయ రాష్ట్రంగా ఏర్పడుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతానని చెప్పారు.

# ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- చిల్కానగర్ డివిజన్లోని పిస్తా హౌస్ చౌరస్తాలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ ఆర్య సమాజ్, తపస్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య వేద సింధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మజ్జిగ వితరణ కార్యక్రమంలో పాల్గొని రహదారి వెంబడి వెల్ ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ఆర్య సమాజ్ మరియు తపస్య ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పిస్తా హౌస్ చౌరస్తాలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేసవి కాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చే పనిని పూనుకోవడం నిజంగా చాలా గొప్ప విషయమని వారిని అభినందించారు. మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య వేద సింధు ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చే ప్రయాసం చేయడం ప్రజలకు ప్రతి సంవత్సరం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందుతున్నారని ప్రతి ఒక్కరికి సేవాభావ గుణాన్ని పెంపొందించే విధంగా వారు చేసే సేవా కార్యక్రమాలను అభినందిస్తూ వారికి ప్రజల తరఫున చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,సోమశేఖర్ రెడ్డి, సాయి జన్ శేఖర్, మల్లికార్జున గౌడ్, సీనియర్ నాయకులు కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్ ,బాలకృష్ణ గౌడ్, జిల్లాల ప్రవీణ్ రామాంజనేయులు, బింగి శ్రీనివాస్, మార్కా శీను,ఆటో బాలు, శ్యామ్ బాలు, ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆచార్య వేద సింధు, కార్యదర్శి బొల్లం విజయ్ కుమార్, అధ్యక్షులు మహేందర్ జైస్వాల్, కార్యదర్శి పండిత్ విజయ్ కుమార్, పి లక్ష్మణ్, గంగాధర్ మహాజన్, సంతోషి , లతా , మున్ని కుమారి, సంపత్ రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ స్టేట్ చైర్మన్ మట్ట నాగరాజు**

**బ్లైండ్ విద్యార్థులకు పోషకాహారం అందజేత**




హైదరాబాద్, మార్చి 31: సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ స్టేట్ చైర్మన్ మట్ట నాగరాజు పిలుపునిచ్చారు. హాంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా మట్ట నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ మాత ఫౌండేషన్ ఫర్ బ్లైండ్ దాదాపు 150 మంది విద్యార్థులకు ప్రోటీన్ ఆహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్, డిగ్రీ,, పీజీ ఈ ఫౌండేషన్ ద్వారా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా వంట గ్యాస్ కొరత కారణంగా విద్యార్థులు ఆకలితో గడుపుతున్నారని నిర్వాహకులు తన దృష్టికి తీసుకొచ్చారని మట్ట నాగరాజు తెలిపారు. తక్షణ సహాయం నిమిత్తం వారికి పోషక విలువలు కలిగిన ఆహారం హార్లిక్స్, బౌర్న్విటా, బ్రేడ్ పాకెట్స్, బిస్కట్స్, చాక్లెట్స్ వంటి వాటిని పంపిణీ చేశామని వివరించారు. సరూర్ నగర్, నల్లకుంట, కాచిగూడ ప్రాంతాల నిర్వాహకులకు అందచేయడం జరిగిందని తెలిపారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థినికి పరీక్ష రుసుము నిమిత్తం రూ.4500/- గుంటుక విజయ్ రెడ్డి డబ్లు సి ఆర్ పి మల్కాజ్ గిరి వైస్ చైర్మన్ అందజేశారు. కార్యక్రమంలో లయన్ మట్ట నాగరాజు స్టేట్ చైర్మన్ తెలంగాణ ఆధ్వర్యంలో జి విజయ్ రెడ్డి, రవి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడేవారికే కాంగ్రెస్‌లో గుర్తింపు యువత, మహిళలకు పెద్దపీట

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఉపాధ్యక్షుడుబండి రమేష్**

కూకట్ పల్లి; మార్చి 31(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని పార్టీలో నిజంగా కష్టపడే కార్యకర్తలను, యువతను, మహిళలను గుర్తించి వారికి తగిన రీతిలో పదవులు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఉపాధ్యక్షుడు బండి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో డివిజన్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ మార్పుల నేపథ్యంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి, వారి సేవలను వినియోగించు కోవడంతో పాటు వారికి తగిన పదవులు ఇవ్వడం జరుగుతుం దన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ, వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేసే వారికే పార్టీలో సరైన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. కష్టపడే వారిపైనే విమర్శలు రావడం సహజమని, అలాంటి విమర్శలను పట్టించుకోకుండా సేవాభావంతో ముందుకు సాగాలని కార్యకర్తలకు సూచించారు. ముఖ్యంగా యువతకు ప్రాధాన్యం ఇస్తూ వారికి అవకాశాలు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి మోయిజ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ భవ్య, రాష్ట్ర జనరల్ సెక్రటరీ రమ్య యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు బొమ్మక అజయ్, జిల్లా ఇంచార్జులు రామ్ రెడ్డి, హరి ప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ హరి, జనరల్ సెక్రటరీ సల్మాన్, కూకట్పల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయి నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# కొండాపూర్ మార్తాండ్ నగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ షార్ట్ సర్క్యూట్

# భారీ అగ్నిప్రమాదం, వాహనాలు దగ్ధం





కొండాపూర్, మార్చి 31 (వాయిస్ టుడే) : కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్‌లో మంగళవారం ట్రాన్స్‌ఫార్మర్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు స్థానికులను భయాందోళనకు గురిచేశాయి. ఈ ప్రమాదంలో ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో నిలిపి ఉంచిన ఒక ట్రాన్స్‌పోర్ట్ ఆటోతో పాటు రెండు ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అలాగే మంటల వేడికి ట్రాన్స్‌ఫార్మర్‌కు ఆనుకుని ఉన్న రెండు భవనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అయితే అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్‌కి సమాచారం అందించారు. విషయం తెలిసిన వెంటనే ఆయన యుద్ధప్రాతిపదికన స్పందించి పోలీస్ మరియు ఎలక్ట్రికల్ శాఖ అధికారులతో మాట్లాడి పరిస్థితిని వివరించారు. అలాగే ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులను అప్రమత్తం చేసి అగ్నిమాపక సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపేలా చర్యలు తీసుకున్నారు. హమీద్ పటేల్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తూ, బాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులను కోరారు. త్వరితగతిన ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు చేపట్టి విద్యుత్ సరఫరాను



పునరుద్ధరించాలని సూచించారు. సకాలంలో స్పందించి అధికారులను సమన్వయం చేసిన హమీద్ పటేల్ పై మార్తాండ్ నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

హైదరాబాద్, మార్చి 31: రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పలు చట్టాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయకపోవడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టాలు చేయడం, అందులో ముఖ్యంగా తల్లిదండ్రుల రక్షణ, న్యాయవాదుల రక్షణ వంటి చట్టాలు చేయడం అభినందనీయమని, అయితే చాలా కాలంగా తాము అడుగుతున్న జర్నలిస్టుల రక్షణ చట్టం చేయకుండా విస్మరించడం, జర్నలిస్టుల పట్ల తీవ్ర వివక్ష చూపడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం తమ అనుబంధ యూనియన్ అయిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) చాలా కాలంగా పోరాడుతుందని, అదే విధంగా రాష్ట్ర స్థాయిలో ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదింప జేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఇప్పటికే చత్తీస్ ఘడ్ లో జర్నలిస్టుల రక్షణకు చట్టం చేశారని, అదేవిధంగా మహారాష్ట్రలో ఇలాంటి చట్టం వచ్చిందని, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశాతో సహా అనేక ఇతర రాష్ట్రాలలో జర్నలిస్టుల రక్షణ కోసం ఇలాంటి చట్టాలు తీసుకురావడాని అధ్యయన కమిటీలు వేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ కరువైందని, జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెరిగిపోతున్నాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలకంటే ఎక్కువ పోరాడిన జర్నలిస్టులను గత ప్రభుత్వం తీవ్ర వివక్షతో



విస్మరించిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం అవలంభించి వైఖరినే అవలంభిస్తున్నదని ఆయన విమర్శించారు. మొన్నటి రాష్ట్ర బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూపాయి కేటాయింపులు లేవు, ఇండ్ల స్థలాల్లేవు, పెన్షన్ లేదు, పత్రికలకు రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ లేవు, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య కార్డులు లేవని అన్నారు. జర్నలిస్టులను వారి కుటుంబాలను పాలకులు పూర్తిగా విస్మరించడం సరైంది కాదని, ఇది ప్రభుత్వానికే మంచిది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వ వైఖరి పట్ల ఇతర ప్రధాన జర్నలిస్టు సంఘాలు కిమ్మనకపోవడం విచారకరమని అన్నారు. గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఏప్రిల్ 4న హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

హైదరాబాద్, మార్చి 31: ఏప్రిల్ 4న రాజేంద్రనగర్ లో నిర్వహించే హిందూ సమ్మేళనంకు పద్మభూషణ్ డాక్టర్. కోడూరు వరప్రసాద్ రెడ్డి ని మంగళవారం నిర్వాహకులు మర్యాద పూర్వకంగా కలిసి ముఖ్య అతిథిగా పాల్గొనాలని కోరుతూ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్, డాక్టర్. అమరేందర్, శ్రీకాంత్. ప్రచార కమిటీ వేముల రామకృష్ణ పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద బకాయిల సాధన కొరకు రిటైర్డ్ ఉద్యోగస్తుల నిరసన

సిరిసిల్ల, మార్చి 31(వాయిస్ టుడే); రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ వారు జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారపురుషోత్తం ఆధ్వర్యం లో రిటైర్మెంట్స్ బకాయిల సాధన కొరకు నిరసన చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లారపు పురుషోత్తం మాట్లాడుతూ, 20 24 మార్చి నుండి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షన్ బకాయలు ప్రభుత్వము చెల్లించలేదని ఇట్టి బకాయలు ప్రభుత్వం చెల్లించక పోవడం వల్ల రాష్ట్రా వ్యాప్తంగా బకాయిలు రాక మానసిక ఆందోళన కు గురై దాదాపు ఇప్పటివరకు 250 మంది మరణించడం జరిగినదని తెలిపారు. ఈ బకాయల సాధన కొరకు రాష్ట్రంలోని అన్ని వర్గాల మద్దతు తో దాదాపు 24 మాసముల నుండి ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు, నిరాహార దీక్షలు చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. నిన్నటి వరకు జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వివిధ పార్టీల ప్రతిపక్షఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి గారిని ప్రశ్నోత్తర సమయంలో అడిగినప్పటికీ కూడా ప్రభుత్వము నుండి ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమం ద్వారా అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెంటనే స్పందించి రిటైర్డ్ ఉద్యోగులకు ప్రత్యేక నిధులు కేటాయించి ఏక మొత్తంలో గ్రీన్ ఛానల్ ద్వారా పెన్షనర్స్ కి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ గడ్డం నగేష్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యా న పెల్లి పరమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు జనపాల వెంకటయ్య, ముత్యాల ప్రభాకర్, దీ. గోవిందరావు, జీవన్ రెడ్డి,జీ.ప్రకాశ్ రావ్, రేపాక రాజు, వీ.ఘా. రెహమాన్, కే. నరసయ్య, షాబుద్దీన్, సిహెచ్ రవీందర్, ఎస్ ఆర్ జె వెంకటేశ్వర్లు, ఏ శ్రీనివాస్, బి. తిరుపతి, ఎ.సురేష్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ ఐమాక్స్ థియేటర్ ఎదురుగా... మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలన

### - ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి):- హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఐమాక్స్ థియేటర్ ఎదురుగా ఉన్న లేక్ వ్యూ పార్క్ ప్రాంగణంలో ఏప్రిల్ 11వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహ నిర్మాణ పనుల పురోగతిని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్,కొండా సురేఖ లతో కలిసి పనుల నాణ్యత, వేగం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే లాంటి మహనీయుల విగ్రహాలు సమాజానికి ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల సిరిసిల్లలో ఉచిత ఎంసెట్ కోచింగ్ ప్రారంభం

సిరిసిల్ల, మార్చి 31 (వాయిస్ టుడే); రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో చదివే సైన్స్ విద్యార్థిని విద్యార్థులకు, పేద విద్యార్థు లకు మంగళవారం ఉచిత ఇంజనీరింగ్ కోచింగ్ ప్రారంభించారు. ఈ ఎంసెట్ కోచింగ్ ను ఇదే కళాశాలలో ( 1977 - 1979) వ సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు నాగుల రవి (రిటైర్డ్ మైనింగ్ డైరెక్టర్), పత్తిపాక మదన్ (రిటైర్డ్ ఇంజనీర్) సహకారం తో కో-ఆర్డినేటర్ గా గాజుల ప్రతాప్ (రిటైర్డ ప్రిన్సిపాల్) నిర్వహించనున్నారు. అందరికీ ఉచిత ఎంసెట్ కోచింగ్ తో పాటు ఉచిత మెటీరియల్ అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారి ఆలోచన. ఇట్టి అవకాశాన్నిచ్చిన కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయ రఘునందన్ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు బుర్ర వెంకటేశం, సామల వివేకానంద , రవీందర్, జి.రాజశేఖర్ , కోడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్ళాలి

**మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్రంలో 10 వేల కోట్లు మహిళలు చార్జీలు ఆదా చేసిన సందర్భంగా వేడుకలు**

**పలువురు మహిళలకు ఉచిత బస్సు టికెట్ అందించిన కలెక్టర్**

**ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు బహుమతుల అందజేత**



రాజన్న సిరిసిల్ల, మార్చి 31(వాయిస్ టుడే): ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలం బనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకు పైగా పూర్తి అయి 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ.10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యం లో మంగళవారం వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై పలువురు మహిళలకు ఉచిత బస్ టికెట్ అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఆర్టీసీ బస్సుల సేవలు నిత్యం వినియోగించు కుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డీఎంలు ప్రకాశరావు, శ్రీనివాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

### - భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవానీ రవికుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి బ్యూరో):- ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందజేస్తుందని, ప్రతి ఒక్కరు వినియోగించుకుని ఆరోగ్యవంతులుగా ఎదగాలని,భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవానీ రవికుమార్ లు అన్నారు. భువనగిరి అర్బన్ కాలనీ 15 వ వార్డు కౌన్సిలర్ నజియా రహేమాన్ జహంగీర్ సారద్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ఉప్పలమ్మ గుడి వద్ద గల హాస్పటల్ హెల్త్ బిగినింగ్స్ హోప్ ఫుల్ ఫ్యూచర్స్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన భువనగిరి మునిసిపల్ చైర్ పర్సన్ తంగళ్లపల్లి శ్రీ వాణి రవి కుమార్ లు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క నిరుపేద బిడ్డకు అందడం,ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశమని, ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏవైతే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అంచలవారిగా అమలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు నాయకులు, కార్యకర్తలు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

**భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు**

**బొల్లెపల్లిలో ఏచ్ఎండీఏ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం...**

**భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..వాయిస్ టుడే ప్రతినిధి ):- కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాలఅభివృద్ధి సాధ్యమని సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులతో గ్రామాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తున్నారని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖా బాబురావు అన్నారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని బొల్లెపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఏచ్ఎండీఏ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే పల్లెలే పట్టుకొమ్మలని అలాంటి పల్లెల్లో అభివృద్ధి పనులను పట్టించుకోకుండా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యం చేయడమే కాకుండా గత పది సంవత్సరాల నుండి కూడా గ్రామ పంచాయితీకి అరకొర నిధుల వలన అభివృద్ధి జరగడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ద్వారా వచ్చిన డబ్బుల ద్వారానే గ్రామాలలో పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడ్డమీద చంద్రకళ వీరస్వామి గౌడ్, రెడ్డి సంఘం అధ్యక్షులు జిట్టా కృష్ణారెడ్డిరెడ్డి ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల కొండల్,గుండు కిష్టయ్య, ఇంద్రమ్మ కమిటీ నెంబర్ మాద సత్యనారాయణ,హనుమాన్ యూత్ అధ్యక్షులు బుంగపట్ల రమేష్, మాజీ వార్డ్ మెంబర్ బద్దం సంపత్ రెడ్డి, దాసరి బాల్ కుమార్,గడ్డమీద స్వామి,జిట్ట నర్సిరెడ్డి, పిన్నింటి వెంకటరెడ్డి, అశోక్ రెడ్డి, గంగుల కిష్టయ్య ,పన్నీరు వెంకటేష్, దొడ్డి లలిత, దాసరి లక్ష్మమ్మ, వనం అండమ్మ, బుంగపట్ల పుష్పమ్మ, దొడ్డి మల్లమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## అడ్వైకెట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్ ఆమోదంపై న్యాయ వాదుల సంబురాలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి):- న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్ బిల్ ఆమోదం పై భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు స్వీట్లు పంచుకున్నారు. అనంతరం పలువురు న్యాయవాదులు మాట్లాడు తూ న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్ బిల్ ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన కృషికి వారు సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వల్లందాస్ వెంకటయ్య గౌడ్, బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు నిసంగి విద్యా సాగర్, సీనియర్ న్యాయవాదులు దామోదర్ రెడ్డి,లింగా రెడ్డి, శ్రీకాంత్, రవీందర్, గోదా వెంకటేశ్వర్లు,నర్సింహా యాదవ్,హరి ప్రియా, జయ తదితరులు పాల్గోన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం 1 ఏప్రిల్ 2026



## విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రత నియమలపై అవగాహన కలిగి ఉండాలి

**తల్లిదండ్రులలో రోడ్డు భద్రత పై చైతన్యం కల్పించడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి : జిల్లా ఎస్పీ**

**జిల్లాలో విస్తృతంగా అరైవ్ అలైవ్-3 కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు**

సిరిసిల్ల, మార్చి 31 (వాయిస్ టుడే) ప్రతి విద్యార్థి విద్యార్థిదశ నుంచే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. అరైవ్ అలైవ్-3 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పాఠశాలలను పోలీస్ అధికారులు సందర్శిస్తూ, విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నారని, ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుంచే వాహన చట్టాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు నియమలపై అవగాహన పెంపొందించుకోవడం వల్ల భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా నివారించవచ్చన్నారు. దీనిలో భాగంగా ప్రతి పోలీస్ అధికారి తమ పరిధిలోని విద్యాసంస్థలు సందర్శిస్తూ విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, హెల్మెట్ ,సీట్ బెల్ట్ వినియోగం, ర్యాష్ డ్రైవింగ్,త్రిబుల్ డ్రైవింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్ మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులలో, కుటుంబ సభ్యులలో,సమాజంలో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ రోడ్డుపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటించేలా విద్యార్థులు ప్రేరేపించాలని ఎస్పీ అన్నారు.




## మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరు

సిరిసిల్ల, మార్చి 31 (వాయిస్ టుడే) నూతన మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. సిరిసిల్ల మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. అందరి సహకారంతో ఇటీవల ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులం దరికీ అభినందనలు తెలియజేసారు.బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని, రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంట్ బిల్లులు, రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపాలిటీకి చెందిన ఖాళీగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ గదులు అద్దెకు ఇచ్చేందుకు మరోసారి టెండర్లు పిలువాలని ఆదేశించారు.ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. పార్క్ లు, వైకుంఠధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. కొత్త చెరువు లో మరమ్మత్తు పనులు వేగంగా చేయించాలని, ప్రజలు, పిల్లలు వచ్చేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహిం చాలని, ఏబీసీ కేంద్రం వినియోగం లోకి తీసుకు రావాలని సూచించారు. సిరిసిల్ల ఖ్యాతి చాటేలా రగుడు జంక్షన్ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, త్వరలోనే వినియోగంలోకి రానున్నదని వెల్లడించారు. అమృత్ పథకం కింద తాగునీటి సమస్యకు పరిష్కారం రానున్నదని వివరించారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సమావేశం లో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ దార్ల సందీప్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన ఏ.ఎస్.ఐ కొమురయ్యకు ఘన సన్మానం చేసిన సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 31( వాయిస్ టుడే);1985 సంవత్సరం లో పోలీస్ శాఖ లో కానిస్టేబుల్ గా నియమితులై, 41 సంవత్సరాలపాటు అంకిత భావం తో సేవలందించిన కొమురయ్య , కానిస్టేబుల్ స్థాయి నుండి ఏ.ఎస్.ఐ పదోన్నతి ని పొంది సమర్థవంతంగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో సేవలందిస్తూ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా, జిల్లా పోలీస్ కార్యాలయం లో వారి కుటుంబ సభ్యుల సమక్షం లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే కొమురయ్య గారికి జ్ఞాపిక అందజేసి,వారి దీర్ఘకాల సేవలను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో మీరు అందించిన సేవలు మిగతా వారికి స్ఫూర్తిదాయకం అని,ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని, తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ఎటువంటి అవసరం ఉన్న పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్, కోమురయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగాలి

## మున్నూరు కాపు సంఘశీ జిల్లా గౌరవ అధ్యక్షులు గంగుల సుధాకర్ పటేల్



కరీంనగర్, మార్చి 31(వాయిస్ టుడే): ఉమ్మడి జిల్లాలో మున్నూరు కాపులు ఐక్యంగా ముందుకు సాగి గ్రామ స్థాయి నుండి మున్నూరు కాపులను సంఘటితం చేసి ఏకతాటిపై నడిపించేందుకు కృషి చేయాలని మున్నూరు కాపు సంఘశీ గౌరవ అధ్యక్షులు గంగుల సుధాకర్ పటేల్ అన్నారు.మంకమ్మతోటలోని శ్వేత కార్యలయంలో మున్నూరు కాపు సంఘశీ తెలంగాణ రాష్ట్ర యువజన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గంగుల సుధాకర్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులు అన్ని రంగాలలో ముందుండాలని మున్నూరు కాపులు రాజకీయాలకతీతంగా ముందుకు సాగి అభివృద్ధి దిశలో పయనించాలన్నారు. మున్నూరు కాపు లు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయాలకతీతంగా సదస్సులు సమావేశాలు నిర్వహించి మున్నూరు కాపులను చైతన్య పరచాలని అన్నారు.రానున్న రోజుల్లో మున్నూరు కాపు యువజన వన భోజనాల కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.మున్నూరు కాపు సంఘశీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో కూడా మున్నూరు కాపు సంఘాలను ఏర్పాటు చేసి మున్నూరు కాపు కులాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుక వెళ్లే దిశగా ముందుకు తీసుక వెళ్లి మున్నూరు కాపుల అందరిని సంఘటిత పరిచి ఒక తాటిపైకి తీసుకువెళ్లేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మున్నూరు కాపు లందరు సభ్యత్వ నమోదును వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా మున్నూరు కాపు సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానం ఉంటుందని తెలిపారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘశీ సభ్యత్వాన్ని మున్నూరు కాపు సంఘశీ గౌరవ అధ్యక్షులు గంగుల సుధాకర్ పటేల్ చే సభ్యత్వం చేయించి మున్నూరు కాపు డైరీని అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్, ప్రచార కార్యదర్శి కూరగాయల తిరుపతి పటేల్, సంయుక్త కార్యదర్శి వాసాల హరీష్ పటేల్,మండల కన్వీనర్ ఆవుల శ్రీనివాస్ పటేల్,కుల బాంధవులు పాల్గొన్నారు.



## 4 లక్షల వ్యయంతో డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభం

కరీంనగర్,మార్చి 31(వాయిస్ టుడే): లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని మొగిలిపాలెం గ్రామం, ఎంపీ యుపిఎస్ ఇస్లాంనగర్ (యు/ఎం) పాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభం మరియు పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండ వేణుమూర్తి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆధునిక విద్యను ప్రోత్సహించేందుకు కంప్యూటర్లతో కూడిన డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు.నిరంతర విద్యుత్ సరఫరా కోసం ఇన్వర్టర్ మరియు బ్యాటరీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు,పాఠశాల కార్యకలాపాల కోసం సౌండ్ సిస్టమ్‌ను అందించారు.అదనంగా ఆఫీస్ టేబుల్స్,అల్మిరాలు,ప్రింటర్,వాటర్ ప్యూరిఫైయర్,వాటర్ ఫ్రిజ్ మరియు విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంపిణీ చేసిన వస్తువుల మొత్తం విలువ ?4,00,000లకు పైగా ఉండటం విశేషం.గ్రామ ప్రజలు,విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో రిబ్బన్ కట్టింగ్‌తో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య ప్రాముఖ్యతను వివరించి,లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు.గ్రామీణ విద్యాభివృద్ధికి తోడ్పడే ఈ కార్యక్రమం సేవే లక్ష్యంఅనే భావనను ప్రతిబింబించింది.ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యుడు ప్రకాశ్ హోల్లా,లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా.భాస్కర్ మడేకర్ చారిటబుల్ ఐ హాస్పిటల్ ట్రస్టీలు కోల అన్నారెడ్డి,బొమ్మ పవన్,చిదుర సురేష్,తిమ్మాపూర్ ఎంఈఓ వి. శ్రీనివాస్,ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వసీమ,ఉపాధ్యాయులు,ఏప పిసి ప్రతినిధులు ముక్క శరత్ కృష్ణ (అధ్యక్షుడు),మయడం శివకాంత్ (కార్యదర్శి),బట్టు వినోద్ (ఖజాంచి) సభ్యులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నంను కలిసిన వొడితల ప్రణవ్

**- నూతన బస్ సర్వీసులకు ఆమోదం తెలపండి**

**- ఇప్పటికే పలు బస్ సర్వీసులు ప్రారంభం**

**- మంత్రి పొన్నంకు వినతి పత్రం అందజేసిన ప్రణవ్**

హుజురాబాద్ మార్చి 31 (వాయిస్ టుడే): హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు నూతన బస్ సర్వీసులకు ఆమోదం తెలపాలని రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రిని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో హుజూరాబాద్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దాంతో పాటు హుజూరాబాద్ డిపో పరిధిలో బస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని కోరగా,సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ అంశాన్ని పరిశీలించి వీలైనంత త్వరలో సర్వీసులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.కాగా ఇప్పటికే బేతిగల్ టు కరీంనగర్,మర్రిపల్లిగూడెం నుండి హైదరాబాద్, జమ్మికుంట నుండి హైదరాబాద్ డైరెక్ట్ సర్వీసులు ప్రారంభం కాగా ఇంకొన్ని ప్రాంతాలకు కూడా నూతన సర్వీసులు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రాజేంద్ర ప్రసాద్,గూడూరి స్వామి రెడ్డి,నేరెళ్ళ మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం



జమ్మికుంట మార్చి 31 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పరిశుద్ధ కార్మికులుగా పనిచేసిన నలుగురు పారిశుధ్య కార్మికులకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆయురారోగ్యాలను ఎల్లప్పుడూ కాపాడే వ్యక్తులలో పాశుద్ధ్య కార్మికులు ఒకరని, వారు ఎల్లప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ముందుంటారన్నారు. ఉద్యోగి పదవి విరమణ పొందుతున్నాడు అంటే వారు సలహాలు ఇచ్చే స్థాయికి ఉన్నారు అని అర్థం. అలాంటి వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారికి ఎటువంటి సమస్యలు ఉన్న కులంకుశంగా తమ వద్దకు రావచ్చని వారి సలహాలు మాకు ఎంతగానో అవసరమని అన్నారు. కార్మికులకు సి పీ ఎస్ వంటి సమస్యలు ఇప్పటివరకు పూర్తి చేశానని తాను ఉన్నంతవరకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ వద్దకు రావచ్చు అని, ఇప్పుడున్న పాలకవర్గంకు తమ సలహాలు సూచనలు అవసరమని వారు అన్నారు. అనంతరం నలుగురు పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ముంతాజ్ అలీ, మేనేజర్ రాజిరెడ్డి, వికాస్ ఎ ఈ , సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, పొనగంటి రాము, మాచర్ల రాజు, కొలుగోరి సురేష్, తూర్పాటి చందన శంకర్, పొనగంటి విష్ణు, మైస శిరీష రవి, మంద రాజేష్, దిడ్డి రాము పలువురు పాల్గొన్నారు.ం




## గూడూరి శ్రీనివాస్ రెడ్డికి ఉగాది మహానంది పురస్కారం

జమ్మికుంట మార్చి 31 (వాయిస్ టుడే) : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన గూడూరి శ్రీనివాస్ రెడ్డికి ఉగాది మహానంది జాతీయ పురస్కారం లభించింది. ప్రజాసేవ రంగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఈ అవార్డును ప్రదానం చేసింది.ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్‌లో జరిగిన ఉగాది--మహానంది పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో గూడూరి శ్రీనివాస్ రెడ్డి కి ఈ అవార్డును అందజేశారు. బతుకమ్మ తల్లి గ్రంథకర్త, గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత డా. రంగాల శాంతి కృష్ణ ఆచార్య, సినీ హాస్యనటుడు ఆర్.ఎస్. నంద, సహజనటి రాధిక, బూట్ల రాజమల్లయ్య, కాసుల కిరణ్ కుమార్, సంస్థ జాతీయ అధ్యక్షుడు పోలోజ్ రాజ్ కుమార్ చేతుల మీదుగా గూడూరి శ్రీనివాస్ రెడ్డికి పురస్కారం అందించారు. పెద్దంపల్లి గ్రామపంచాయతీ కో-చైర్మన్ కమిటీ సభ్యుడు కాసుల కిరణ్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు కందారపు రాజేష్ చారి, రాంపెల్లి జయప్రకాశ్, శ్రీరామోజు మహేంద్ర చారి, సర్పంచ్ ఏగీత పద్మ కుమార్, కార్యదర్శి ప్రదీప్ కుమార్, జమ్మికుంట మాజీ ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్, వార్డు సభ్యులు మారే పెల్లి రాజేష్, కొత్త గణపతి రెడ్డి, అఖిల, మోహన్ రెడ్డి, దొడ్డె రాజేంద్రప్రసాద్, పొద్దుటూరి మోహన్ రెడ్డి, వీరెల్లి శ్రీమాన్, పైండ్ల మోహన్ రెడ్డి, రాజు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



జమ్మికుంట మార్చి 31 (వాయిస్ టుడే): తేదీ 31.03.2026 రోజున కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అడిషనల్ ఏ సి పి వెంకటరమణ జమ్మికుంట రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనికి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పరిసరాలను మరియు రికార్డ్స్ ను పరిశీలించి తగిన సూచనలు ఇస్తూ, జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణని ప్రసంశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి సి పి తో పాటు హుజురాబాద్ ఏ సి పి మాధవి, మరియు హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశం

## 312.42 కోట్ల బడ్జెట్ కు ఆమోదం



కరీంనగర్,మార్చి 31(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ బడ్జెట్, సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన,కమీషనర్ ప్రఫుల్ దేశాయ్,డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సమక్షంలో జరిగిన బడ్జెట్,సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభమైన పాలకవర్గ సమావేశాలు దేశ జాతీయ గీతాలాపనతో ముగిసింది. నగరపాలక సంస్థ 2026-2027 ఆర్థిక సంవత్సరం అంచనాలు,సవరించిన బడ్జెట్ పద్దుల ఆమోద నిమిత్తం 312.42 కోట్ల రూ.బడ్జెట్ కు,11 ఎజెండాతో పాటు 26 టేబుల్ ఎజెండా అంశాలకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.సర్వసభ్య సమావేశం జీరో అవర్ లో పాలకవర్గ సభ్యులు డివిజన్ల వారిగా ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుధ్యం, మంచి నీటి సరఫరా, లీకేజీలు, ఆస్తి పన్నుల వసూళ్లు వాటి హెచ్చు తగ్గులు, రోడ్లు, డ్రైనేజీలు, సిగ్నల్స్, ప్లాస్టిక్ నివారణ,వీధి కుక్కలు, కోతుల స్వైర విహారం, ఎంక్రోజ్ మెంట్,భవన నిర్మాణ అనుతులు, పార్కుల నిర్వహణ,వీధి దీపాల నిర్వహణ, స్మశాన వాటికల నిర్వహణ, వనమహోత్సవ నిర్వహణ లాంటి తదితర ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. అధికారుల పనితీరుపై పాలకవర్గ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ పలువురి పనితీరు పై సభలో ప్రసంగించారు.ఈ సంధర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ సభలో లేని వారిపై చౌకబారు ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తీవ్రంగా ప్రతిఘటిస్తామని పలువురు సభ్యులను హెచ్చరించారు. కరీంనగర్ నగరానికి వచ్చిన స్మార్ట్ సిటీ హోద కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాత్ర ఉందని,స్మార్ట్ సిటీ ఎవరో ఒక్కరు ఇద్దరు తెచ్చింది కాదని దాన్ని వ్యక్తిగతంగా గొప్పలు చెప్పుకోవడం సరికాదని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం నుండి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిధులను విడుదల చేయించడం ద్వారానే కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు.మా పాలకవర్గం వచ్చేకా స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల పనులు పలుగులు పెట్టాయని,గతంలో ఉన్న పాలకవర్గంలో పది పైసల పని కూడ జరగలేదని,టెండర్లు పిలిచి రెండున్నర సంవత్సరాలు ప్రాజెక్టు పనులకు అడ్డుకట్ట వేశారని అన్నారు. మేం స్మార్ట్ సిటీ తెచ్చామని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని,స్మార్ట్ సిటీ అప్పటి పాలకవర్గం అందరి కృషి అన్నారు. ప్రస్తుతం బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో మా బీజేపీ పాలకవర్గం నగర అభివృద్ధి కోసం కేంద్రం నుండి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తుందని,రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడ మిగితా సభ్యులు నిధులు తీసుకరావాలని రెండు ప్రభుత్వాల నుండి నిధులను తెస్తేనే నగరం మరింత అభివృద్ధి చెందుతుందని అది పాలకవర్గ సభ్యులందరి బాధ్యత అన్నారు.



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 31: నిర్మల్ జిల్లా నిర్మల్ లోని పొనకల్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణశీ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అర్చకులు వీడిసి వి టి డి సి సభ్యులు వార్డు సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వరుణుడి కోపానికి నేలరాలిన మొక్కజొన్న

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 31: నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి ఈదులు గాళ్ళతో కూడిన అకాల వర్షం కారణంగా మొక్కజొన్న పంట నేల ఎరిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. హేలు సురేష్ అనే రైతు తన పొలంలో కష్టపడి పండించిన పంట కూతకు సిద్ధంగా ఉండగా అకాల వర్షంతో నష్టపోతారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన రైతులకు కనీసం అసలు కూడా వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచన వేసి ఆదుకోవాలని బాధితులు కోరుకుంటున్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సత్యనారాయణ గౌడ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 31: నిర్మల్ జిల్లా కడ్తాల్ గ్రామవాసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సత్యనారాయణ గౌడ్ నియమితులయ్యారు. పార్టీ పట్ల ఆయనకు నిబద్ధత సుదీర్ఘ కాలంగా ప్రజా సేవలో ఆయన చేస్తున్న కృషిని గుర్తిస్తూ అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించింది. గతంలో మండల పరిషత్ అధ్యక్షుడిగా సేవలందించిన అనుభవం ఉన్న సత్యనారాయణ గౌడ్ కు కీలక పదవి దక్కడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయనకు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

## అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన పంటలు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 31: నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాలు, ఈదురు గాలుల కారణంగా రైతులు భారీగా నష్టపోయారని, వారికి ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలి అని బిఎస్పీ నిర్మల్ జిల్లా అద్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో బిఎస్పీ నిర్మల్ జిల్లా అద్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ మాట్లాడుతూ.. నిన్న కురిసిన వర్షాలు, బలమైన గాలుల కారణంగా జిల్లాలో వివిధ రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ముఖ్యంగా నిర్మల్ జిల్లా లోని నిర్మల్,ఖానాపూర్,ముదోల్ నియేజక వర్గాల్లో మామిడి పంట, నువ్వుల పంట,ఆరబెట్టిన పసుపు కొమ్ములు, మొక్కజొన్న,వరి తదితర పంటలు నేలకొరిగి రైతులకు పెద్ద ఎత్తున నష్టం రైతులకు జరిగింది అని చేతికి వచ్చిన పంటలు అకాల వర్షము,గాలులు వల్ల తీవ్రమైన నష్టము జరిగింది రైతులకు బాదను,నష్టము వాటింల్లిదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి, వ్యవసాయ, రెవెన్యూ,అధికారులతో పంట నష్టం పై సమగ్ర సర్వే నిర్వహించి, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి కనీసం రూ.60,000 చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలి అని నిర్మల్ జిల్లా అద్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ డిమాండ్ చేశారు.



## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన సుల్తానాబాద్ బార్ అసోసియేషన్

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మార్చి-31 వాయిస్ టుడే : సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, సీనియర్ సివిల్ జడ్జి భవాని, పోక్సో కోర్టు న్యాయమూర్తి స్వప్న రాణి, జూనియర్ సివిల్ జడ్జి మంజుల, సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ లను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను బహుకరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, సంయుక్త కార్యదర్శి గుడ్ల వెంకటేష్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు పడాల శ్రీరాములు, ఆకారపు సరోత్తం రెడ్డి లు ఉన్నారు.

## గాలికుంటు వ్యాధికి టీకాలే సమర్థ నివారణ

### - సర్పంచ్ దికొండ భూమేష్

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మార్చి-31 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామం లో గాలికుంట నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ దికొండ భూమేష్ మాట్లాడుతూ, గ్రామం లోని పశువులకు ఆరోగ్య పరిరక్షణ ఎంత ముఖ్యమో రైతులకు వివరించారు.గాలికుంట వ్యాధి నివారణకు ప్రతి పశువుకు టీకాలు తప్పనిసరిగా వేయించు కోవాలని సూచించారు . జూన్ మాసం లో పశు వైద్యాధికారి ద్వారా ఫెర్టిలిటీ క్యాంపు నిర్వహిస్తామని చెప్పారు. ఇట్టి క్యాంపు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామం లో దాదాపు రెండు వందల యాభై పశు వులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని' గ్రామం లోని రైతులు చురుకుగా పాల్గొని తమ పశువులకు టీకాలు వేయించి ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి రఘుపతిరెడ్డి, వార్డు సభ్యుడు ఎర్రం రమణ రెడ్డి, గోపాలమిత్ర సూపర్ వైజర్ జూని, గోపాలమిత్రులు తిరుపతి, శ్రీకాంత్, ఫక్రుద్దీన్, సమ్మయ్య, తిరుపతి యాదవ్, సత్యం పాల్గొన్నారు.

## ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్



నాగార్జునసాగర్ మార్చి,31:( వాయిస్ టుడే): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగార్జునసాగర్ లో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్ నిర్వహించారు. నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్, అసిస్టెంట్ కమాండెంట్ విజయభాస్కరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలో ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డిఐజి మాధవరావుల ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమాన్ని పైలాన్ పిల్లర్ నుంచి లెఫ్ట్ ఎర్త్ డ్యాం చివరి వరకు ఇరుపక్కల స్వచ్ఛత భారత్ కార్యక్రమంలో భాగంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 99 యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి మంగళ వారం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుగా తెలిపారు. దీనిలో భాగంగానే అనేకసార్లు స్వచ్ భారత్, రక్త దాన శిబిరం, అనాథ పిల్లలకు, పేదవారికి దుస్తులు, ఆహార పదార్థాల అందజేత లాంటి కార్యక్రమాలు నిర్వహించి ఎస్ పి ఎఫ్ విభాగాన్ని ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నందికొండ మున్సి పాలిటీకి చెందిన మహారాజుల సేవా సంఘం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందికొండ కౌన్సిలర్లు, సాగర్ డ్యాం ఏఈ నరసింహమూర్తి, నాగార్జునసాగర్ లోని జెన్కో ఎస్ పి ఎఫ్ విభాగం, సాగర్ ప్రాజెక్ట్ భద్రత విభాగం, మిర్యాలగూడకు చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ చెస్ట్ విభాగం, సాగర్ డ్యామ్ సిబ్బంది, నందికొండ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీరామనవమి సందర్భంగా రాంపూర్‌లో రథోత్సవం

ఉమ్మడి నిజాంబాద్ జిల్లా బ్యూరో । మార్చి 31 : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని రాంపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి ఘనంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవంలో భాగంగా భజనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా గ్రామమంతా భక్తి వాతావరణంతో ముమ్మరంగా మారింది. అనంతరం ఏర్పాటు చేసిన భగవంతుని నాటక ప్రదర్శనను గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. మరియు బుధవారం నాడు కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నామని మల్ల ఎదురు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత సుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ బలరామిరెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని రథోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఒకే బ్రేకర్‌పై రెండు గ్రామాలకు విద్యుత్ సరఫరా

### అధిక లోడుతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు



మాజీ ఎంపీపీ రజనీకాంత్ రెడ్డి



గ్రామ సర్పంచ్ శ్రీకాంత్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో మార్చి 31 వాయిస్ టుడే : కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని మద్దెలచెరువు గ్రామ పరిధిలోని సబ్‌స్టేషన్‌లో మొత్తం నాలుగు బ్రేకర్లు ఉండగా, రాంపూర్, మద్దెలచెరువు, గొల్లపల్లి బోల్లక్ పల్లి, బండపల్లి గ్రామాలకు ఒక్కో బ్రేకర్ ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతోంది. అయితే గత కొన్ని నెలలుగా బొల్లక్ పల్లి--మద్దెలచెరువు బ్రేకర్ చెడిపోవడంతో, ఆ గ్రామాల విద్యుత్ లోడును బండపల్లి బ్రేకర్‌పై వేయడం వల్ల బండపల్లి గ్రామానికి విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తరచుగా వోల్టేజ్ హెచ్చుతగ్గులతో ఇళ్లలో టీవీలు, ఫ్రిజ్‌లు కాలిపోతున్నాయని, నాణ్యతలేని విద్యుత్ సరఫరాతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ విషయమై పలుమార్లు స్థానిక ఏఈ, ఏడీ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని మాజీ ఎంపీపీ రజనీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ పేర్కొన్నారు. తక్షణమే అధికారులు స్పందించి చెడిపోయిన బ్రేకర్‌ను మరమ్మతులు చేయించి, గ్రామాలకు సక్రమ విద్యుత్ సరఫరా అందించాలని వారు కోరారు.



## ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 31: నిర్మల్ పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించి, నేడు పదవి విరమణ పొందుతున్న డల్లు సింగ్ (ఎ స్ ఐ), శంకర్ (ఎ స్ ఐ), మారుతి (ఎ స్ ఐ), నారాయణ రెడ్డి (ఎ స్ ఐ), లను, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, జిల్లా పోలీసు కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 1986 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరిన బి.డల్లు సింగ్ (ఎ స్ ఐ-1419) సోన్,40 సంవత్సరాలు,1990 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరిన జి.శంకర్,(ఎ స్ ఐ- 408), లోకేశ్వరం,36 సంవత్సరాలు,1990 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరిన జెడ్. మారుతి (ఎ స్ ఐ-2355) భైంసా రూరల్,37 సంవత్సరాలు, 1989 సంవత్సరంలో కానిస్టేబుల్ గా పోలీసు శాఖలో చేరిన బి.నారాయణ రెడ్డి (ఎ స్ ఐ1658) లక్ష్మణ చందా,37 సంవత్సరాలు, వీరందరూ సుదీర్ఘ కాలం పాటు అంకితభావంతో సేవలు అందించి ఈరోజు పదవీ విరమణ చేశారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడుతూ, విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, బాధ్యతాయుత సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే వారి ఆరోగ్యం, కుటుంబ పరిస్థితి గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో మంచి ఆరోగ్యం, శాంతియుత జీవితం గడపాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, ఏవో యూనుస్ అలీ, పోలీస్ ఆఫీసర్స్ అధ్యక్షులు విరాసత్ అలీ,సిబ్బంది ఉన్నారు.



## మొక్కులు చెల్లించేందుకు పాదయాత్ర

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 31: సోన్ మండలంలోని న్యూ బొప్పారం గ్రామానికి చెందిన మహిళలు మంగళవారం న్యూ బొప్పారం గ్రామం నుండి శ్రీ నిర్మల్ జిల్లాలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో గల సుబ్రహ్మణ్యస్వామి దర్శనం కోసం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు మహిళలు తెలిపారు. సందర్భంగా మహిళా భక్తులు మాట్లాడుతూ తమ మొక్కులను తీర్చేందుకు పాదయాత్ర చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిత శ్రీనివాసరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం 1 ఏప్రిల్ 2026



## సాదుల నగర్ గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

నర్సాపూర్ (వాయిస్ టుడే) : నియోజకవర్గంలో హత్నూర మండల పరిధిలోని సదుల నగర్ గ్రామంలో మంగళవారం నాడు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం భజన కీర్తనలు మారుమోగాయి ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సదుల నగర్ శ్రీ హనుమాన్ జయంతి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం తో హనుమాన్ రాలి నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆంజనేయ స్వామి దగ్గర హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు అందరు కలిసి నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## గన్నవరాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎమ్మెల్యే యార్లగడ్డ



కృష్ణా జిల్లా-గన్నవరం (వాయిస్ టుడే): గన్నవరం నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సైంటిఫిక్ బృందం తో ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నియోజకవర్గ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రణాళికలపై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును హైదరాబాద్ నుండి వచ్చిన సైంటిఫిక్ బృందం విజయవాడలోని కార్యాలయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల పరిస్థితిపై సమగ్రంగా చర్చించారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో ఎదురవుతున్న సమస్యలను వివరంగా పరిశీలించి, వాటికి శాశ్వత పరిష్కార మార్గాలపై సైంటిఫిక్ బృందం సూచనలు అందించింది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలనే దిశగా చర్చలు జరిగాయి. ప్రత్యేకంగా బ్రహ్మ లింగం చెరువు అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఈ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం, ఎకో రిసార్ట్ ఏర్పాటు, నేచర్ టూరిజం ప్రోత్సాహం, సోలార్ ఎనర్జీ వినియోగం ద్వారా స్వయం సమృద్ధిగా మార్చే అంశాలపై బృందం ప్రణాళికలు వివరించింది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేలా, పర్యావరణానికి అనుకూలంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే నియోజకవర్గంలో అమలు చేయగలిగే ఇతర అభివృద్ధి ప్రాజెక్టులను కూడా గుర్తించి, వాటిని దశల వారీగా అమలు చేస్తామని తెలిపారు. మొదటి దశలో అత్యవసర ప్రాజెక్టులను ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు, తదుపరి రెండో, మూడో దశల్లో మిగిలిన ప్రణాళికలను కూడా గుర్తించి అమలు చేస్తామని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటామని, సైంటిఫిక్ బృందంతో ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



## కష్టపడి చదివితేనేఉత్తమ ఫలితాలు

### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్(వాయిస్ టుడే) : నియోజకవర్గంలో హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నూతన తరగతుల గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని నర్సాపూర్ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు మంగళవారం హత్నూర మండలం దౌల్తాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నూతన తరగతుల గదులనిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఏదో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధన దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. నేటి ఆధునిక సమాజంలో ఎక్కువ శాతం విద్యార్థులు సెల్ఫోన్లకు బానిసలు అవుతున్నారని వాటిని పక్కన పెట్టి చదువుపై శ్రద్ధ చూపించాలన్నారు నేడు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని వారి సేవలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు కాగా నూతన భవన నిర్మాణానికి సంస్థ ముందుకు రావడం అభినందనీయమని సంస్థ ప్రతినిధులను కొనియాడారు. ఓ సాడ్ సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు కార్యక్రమంలో హత్నూర తాసిల్దార్ పర్వీన్ షేక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి హత్నూర మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి దౌల్తాబాద్ సర్పంచ్ సంగీత నర్సింలు ఉపసర్పంచ్ శేఖర్ గౌడ్ మాజీ ఎంపిటిసి ఇందిరా సతీష్ బిజెపి నాయకులు బిట్ల మహేష్ టిఆర్ఎస్ యువత అధ్యక్షులు తుమ్మలపల్లి కిషోర్. అరే సాయి వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు, విద్యార్థులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం : విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక గొప్ప వరమని, ఆపదలో ఉన్న వారికి ఈ నిధి కొండంత అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని తన కార్యాలయంలో ఆయన ఇరువురు లబ్ధిదారులకు ఎల్.ఓ.సి పత్రాలను అందజేశారు.బాపులపాడు మండలం మడిచర్ల గ్రామానికి చెందిన జువ్వనపూడి ఆరోగ్యమ్మకు రూ. 76,802, అలాగే విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామానికి చెందిన బేతపూడి పాపకు రూ. 1,34,428 విలువైన వైద్య సహాయం మంజూరైంది. ఈ మేరకు సంబంధిత పత్రాలను ఆయన స్వయంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా అర్హులైన ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆపద సమయంలో వైద్య ఖర్చులు భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సత్వరమే నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులకు ఈ సహాయం ఎంతో ఊరటనిస్తుందని అన్నారు.



## గ్రామపంచాయతీ కార్యాలయంలో పౌర హక్కుల దినోత్సవము

ఝరాసంగం (వాయిస్ టుడే) : జహిరాబాద్ మండలంలోని తూముకుంట గ్రామపంచాయతీ ఆఫీసు నందు పౌర హక్కుల దినోత్సవము సందర్భంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో జహీరాబాద్ ఎస్సై కాశినాథ్ మాట్లాడుతూ సమాజం లో అంటారనితనమును నిర్మూలించాలని, ప్రజలందరూ సమానమే అని, అదే విదంగా ఎస్ సి,ఎస్ టీ లకు విద్యా, ఉపాధి రంగాలలో గల ప్రత్యేక అవకాశాల ను వివరించి వాటిని సద్వినియోగ పరచుకోవాలని తెలపడం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి,ఆర్ ఐ , ఎస్ సి వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.





## నూతన పాలకవర్గం హుజుర్ నగర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దెందుకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

హుజూర్ నగర్ ,మార్చి 31 (వాయిస్ టుడే ప్రతినిధి): నూతన పాలకవర్గం హుజుర్ నగర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దెందుకు కృషి చేయాలని, మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. హుజుర్ నగర్ మున్సిపల్ బడ్జెట్ 2026 - 27 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ పై మంగళవారం హుజుర్ నగర్ మున్సిపాలిటీ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ నిధులను సక్రమంగా వినియోగించి సత్ఫాలితాలు రాబట్టలని కోరారు. మున్సిపాలిటీ 2026 -27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.33 కోట్లతో బడ్జెట్ రూపొందించడం జరిగిందని వివరించారు. హుజుర్ నగర్ మున్సిపాలిటీని దశల వారీగా అభివృద్ధి చేసుకునేందుకు పాలక వర్గం కృషి చేయాలన్నారు. వార్డులలో ఉన్న సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించేం దుకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ముందుకు పోవాలని సూచించారు. ప్రాధాన్యత అంశాలైన త్రాగునీరు, పరిశుభ్రత, రోడ్లకు సంబంధించిన పనుల కోసం ప్రత్యేక గ్రాంట్ల నిధులను వినియోగించుకుని పూర్తి చేయాలని తెలిపారు. రానున్న వేసవికాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆర్డిఓ కు సూచించారు వార్డులలోని ముఖ్యమైన ప్రదేశాలలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తే మహిళలకు భద్రత కల్పించడం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల కార్యక్రమాన్ని మున్సిపాలిటీలలో సమర్థవంతంగా నిర్వహించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలని ఆయన సూచించారు.



## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించలేక బెదిరింపులా?

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, రాజకీయ బెదిరింపులు, అధికారుల ఒత్తిడి అపాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ గన్నవరం ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, అంగన్వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని, గతంలో సమ్మె సందర్భంగా ప్రభుత్వం మినిట్స్ ద్వారా లిఖితపూర్వకంగా ఇచ్చిన ఒప్పందాలను అమలు చేయాలని కోరుతున్నారని, అవి అమలు చేయడానికి సమ్మె సందర్భంగా ఒప్పందం చేసుకున్న సంఘాల నాయకులతో చర్చలు జరిపి పరిష్కరించాల్సిన ప్రభుత్వం అంగన్వాడీలను బెదిరింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. బెదిరింపులకు ఉద్యమాలు ఆగవని, బెదిరింపుల వల్ల ఉద్యమాలు పెరుగుతాయనేది ప్రభుత్వం గ్రహించాలని అన్నారు. ఇది చాలదన్నట్లు కొన్ని చోట్ల కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ 'నా ప్రాజెక్టులో ధర్నాలు ఉండకూడదు', 'అరుపులు, నినాదాలు అసలే ఉండకూడదు' అని అంగన్వాడీ ప్రాజెక్టు నాయకులను బెదిరించే ధోరణి మారాలని, మార్చుకోకపోతే పోరాటం ద్వారా సమాధానం చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా ఒప్పందం చేసుకున్న సంఘాలతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే నిరవధిక సమ్మెకు వెళ్లవలసి వస్తుందని, దీనికి ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గన్నవరం ప్రాజెక్ట్ నాయకులు ఎ. కనకదుర్గ, రమాదేవి, ఎం. సత్యవతి, ఎం. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు!

### ---ఎస్సై చంద్రకుమార్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మార్చి-31 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారుల పై సీట్ బెల్ట్, హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి వెహికల్ చెకింగ్ చేపట్టారు.మద్యం సేవించి వాహనం నడిపిన వారికి శ్వాస పరీక్షలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు. సీట్ బెల్ట్ లేకుండా కారు నడిపినవారు, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపినవారిపై చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి వాహనదారు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని తెలిపారు. పోలీసులు నిర్వహిస్తున్న ఇటువంటి తనిఖీలు ప్రజల భద్రత కోసం అని, అందరూ సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రకుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## దావాజీగూడెం పాఠశాలకు పూర్వపు విద్యార్థులు బీరువా బహుకరణ



కృష్ణా జిల్లా-గన్నవరం :(వాయిస్ టుడే): దావాజీగూడెం మోడల్ ఫౌండే షన్ స్కూల్ కు పూర్వపు విద్యార్థులు ((1985-86 బ్యాచ్ )షుమారు రూ. 20వేలు విలువ కలిగిన ఇనుప బీరువాను బహుకరించారు. ఆ బీరువాను మంగళవారం పూర్వక విద్యార్థులు ధనియాల అప్పారావు, కాస న్నేని శ్రీనివారావు, పచ్చిపులుసు ప్రసాద్ పాఠశాల కు అందచేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కన్యా కుమారి, ఉపధ్యాయులు జంగం కుమారి, జేమ్స్, లక్ష్మి దుర్గ రత్న కుమారి,ఝాన్సీ,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



## ఇంజినీరింగ్ విద్యార్థికి ల్యాప్ టాప్ సాయం చేసిన టీడీపీ నేత కలపాల శ్రీధర్

కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): బాపులపాడు మండలం వీరవల్లి ఆర్ పి హెచ్ కాలనీ చెందిన మానికల సంతోష్ చెన్నై సత్యభామ ఇనిస్టిట్యూట్ ఇంజినీరింగ్ కోర్సు రిసెర్చ్ నిమిత్తం గ్రామ టీడీపీ నేత కలపాల రాజబాబు ల్యాప్ టాప్ సాయం చేశారు.. కలపాల శ్రీధర్ చేతుల మీదుగా ల్యాప్ టాప్ ను విద్యార్థి సంతోష్ కి అందజేశారు..అనంతరం కలపాల శ్రీధర్ మాట్లాడుతూ తానా సెక్రటరీ కసుకుర్తి రాజ సహకారంతో వీరవల్లి గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహి స్తున్నామని తెలిపారు. తమ కుమారుడు చదువు అవసరాల నిమిత్తమై ల్యాప్ టాప్ కావాలని విద్యార్థి తల్లిదండ్రులు మానికల వెంకటేశ్వరరావు, కుమారి సంప్రదించారని అన్నారు. పదో తరగతిలోనూ అలాగే ఇంటర్ లోను మంచి మార్కులు సాధించి ఇంజినీరింగ్లో కూడా విశేష ప్రతీభ కనబరుస్తున్నాడని తెలిపారు. ఇంజినీరింగ్ విద్యలో ల్యాప్టాప్ వినియోగం తప్పనిసరి కావ డంతో ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని వెల్లడించారు. ప్రతీభవంతుడైన విద్యార్థికి సాయం చేసేందుకు తాను ముందుకువచ్చి సాయం చేసానని శ్రీధర్ తెలిపారు. తానా (ఉత్తర ఆమెరికా తెలుగు సంఘం) ఫౌండేషన్ ద్వారా వీరవల్లి గ్రామ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని కలపాల శ్రీధర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీరవల్లి గ్రామ ాూజూ ఛైర్మన్ కలపాల నాని, వాణీ విద్యానికేతన్ కరస్పాండెంట్ నందిగం రవికుమార్ , గ్రామపార్టీ అధ్యక్షులు ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మండాది రవీంద్ర , నీటీ సంఘం నాయకులు వడ్లపూడి రమేష్ , బుగ్గా శివ, కాకర్ల శ్రీధర్ , లంక రామ్మోహనరావు, కొండా, విద్యార్థి తండ్రి మానికల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### సిఐ బివి.శివప్రసాద్



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం లో ఎవరైనా బెట్టింగ్ లు నిర్వహిస్తే ఉపేక్షించేదిలేదని గన్నవరం సిఐ శివప్రసాద్ అన్నారు.ఐపీఎల్ ప్రారంభమైన నేపథ్యంలో సిఐ శివప్రసాద్ మీడియా తో మాట్లాడుతూ బెట్టింగులు నిర్వహించి యువత ఎంతోమంది తమ జీవితాలను పాడుచేసుకుంటున్నారు. గన్నవరం పరిసరాల్లో బెట్టింగులు నిర్వహించే వారి జాబితా పోలీసుల దృష్టిలో ఉందని,ఇలాంటి వారికి చెక్ పెట్టేందుకు ప్రత్యేక బృందాలు నిఘా పెట్టాయన్నారు. బెట్టింగులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇటువంటి బెట్టింగులు వల్ల ఎంతోమంది కుటుంబాలు రోడ్డున పడి అల్లకల్లోలంగా మారాయని ఎవ్వరూ ఇటువంటి ప్రమాదకరమైన బెట్టింగ్లు నిర్వహించవద్దని,ఎవరైనా బెట్టింగులు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించి ప్రజలు తమ సహకారాన్ని అందించాలని సిఐ శివప్రసాద్ కోరారు.






# విశ్వభారత హైస్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



ఝరాసంగం మార్చ్ 31 (వాయిస్ టుడే) : జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ పట్టణ కేంద్రంలోని విశ్వభారత హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రాడ్యుయేషన్ డే (పట్టభద్రుల ఉత్సవం) విద్యార్థుల విద్యా ప్రయాణంలో కఠిన శ్రమ, అంకితభావానికి గుర్తుగా జరుపుకునే ఒక ముఖ్యమైన మైలురాయి అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ --- ఈ రోజు ఒక అధ్యాయం ముగిసి, మరో కొత్త అధ్యాయం (ఉద్యోగం లేదా ఉన్నత విద్య) ప్రారంభమయ్యే శుభదినమని చెప్పారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో గర్వం, సాధన భావనను పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రత్యేక గౌన్లు, పట్టాలు ధరించి వేదికపై తమ ధృవపత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వభారత హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు పాల్గొని విద్యార్థులకు ఆశీర్వాదాలు అందించారు.

## పరాక్వాట్ విషానికి నిషేధం



ఖమ్మం మార్చి 31 ( వాయిస్ టుడే): శ్రీరక్ష ఆరోగ్య యాత్ర పోరాటం ఫలించింది. తెలంగాణలో పారాక్వాట్ నిషేధించబడిన సందర్భంగా ఈరోజు ఖమ్మం జిల్లా లకారం ట్యాంక్ బండ్ వద్ద డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు మరియు శ్రీరక్ష ఆరోగ్య యాత్ర సభ్యులుపాల్గొన్నారు.




## ఎల్.ఎస్.ఎస్.డి సితో కళాశాల ఒప్పందం

ఖమ్మం మార్చ్ 31 ( వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎల్.ఎస్.ఎస్.డి.సి) హైదరాబాద్ కేంద్ర సంస్థతో ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈసంస్థ తెలంగాణ రాష్ట్రంలో మొదటగా ఖమ్మం కళాశాల తో అవగాహనకి రావడం శుభపరిణామంగా పేర్కొన్నారు. ముఖ్యంగా డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, బయోటెక్నాలజీ విద్యార్థులు కు మూడు నెలలు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. సంస్థ ప్రతినిధులు శశిధర్,సంపత్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి డా.బి.వీరన్న, మైక్రో బయాలజీ విభాగాధిపతి డా.అనితకుమారి,బాటనీ విభాగాధిపతి డా.గరటయ్య గుప్త, అధ్యాపకులు డా.ఓంకార్,డా.మౌలానాకరీం,టీఎస్కేసి మెంటార్ యాలాద్రి పాల్గొన్నారు.



# సత్తుపల్లి పుర కార్యాలయంపై ఏసీబీ దాడి

సత్తుపల్లి పుర కార్యాలయంపై ఖమ్మం ఏసీబీ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు చేశారు. ఏసీబీ డీఎస్పీ వై.రమేశ్ ఆధ్వర్యంలో ముగ్గురు ఎస్సైలు, మరో 14 మంది సిబ్బంది పుర ప్రహరీ, కార్యాలయం గేట్లు వేసి.. అధికారులు, సిబ్బంది నుంచి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్ విభాగాల్లోని రికార్డులను సిబ్బంది తనిఖీ చేశారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు కార్యాలయం నుంచి సిబ్బంది ఎవరినీ బయటకు వెళ్లనీయకుండా సోదాలు చేశారు. కమిషనర్ కోండ్ర నర్సింహ నివాసంలోనూ సోదాలు సాగాయి. మేనేజర్ శ్రీనివాస్ నివాసంలో సోదాలు చేసేందుకు వెళ్లి ఇంటికి తాళం వేసి ఉండటంతో తిరిగివచ్చారు. ఆర్థిక సంవత్సరం ముగింపు రోజు దాడులు జరగడంతో సర్వత్రా చర్చలు సాగాయి. తనిఖీల సందర్భంగా డీఎస్పీ రమేశ్ విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటీపై పలు అంశాల్లో వచ్చిన ఫిర్యాదుల మేరకు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని తెలిపారు. ఇంటి, నీటి పన్నుల వసూళ్లు సక్రమంగా జరగడం లేదని, రెగ్యులరైజేషన్ సిస్టం కూడా సరిగా లేదని, దీనివల్ల ప్రభుత్వానికి నిర్దేశిత ఆదాయం రావడం లేదన్నారు. సిబ్బందీ గైర్హాజరవుతున్నారని, వారి పనితీరునూ విచారిస్తున్నామని పేర్కొన్నారు. అధికారులపై వ్యక్తిగతంగా వచ్చిన ఫిర్యాదులపైనా విచారిస్తున్నామని, అడ్మినిస్ట్రేషన్‌లో ఇబ్బందులు ఉన్నాయని పూర్తి స్థాయిలో విచారణ జరిపి, నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు తెలిపారు. హాజరు పట్టిక ప్రకారం ఎవరు విధుల్లో ఉన్నారో వారిని విచారిస్తున్నామని, పన్నుల వసూళ్లకు వెళ్లిన సిబ్బందినీ పిలిపించి విచారిస్తామని స్పష్టం చేశారు.




# సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి

తొర్రూరు, మార్చి 31 వాయిస్ టుడే : ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని ఎస్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి సుధాకరాచారి పిలుపునిచ్చారు. తొర్రూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సిహెచ్ ప్రభాకర్ రావు పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎస్టీయూ సంఘ ప్రతినిధులు, సహచర ఉపాధ్యాయులు, స్థానికులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. హెచ్ ఎం జెల్ల లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సుధాకరాచారి మాట్లాడుతూ.. పదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని శేష జీవితం కుటుంబంతో గడిపేందుకు, సామాజిక సేవకు అంకితం చేయాలని కోరారు. ప్రభాకర్ రావు అంకితభావం గల ఉపాధ్యాయుడు అని, విధి నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగేవాడని తెలిపారు. ఉద్యోగ ధర్మాన్ని మూడు దశాబ్దాలకు పైగా త్రికరణ శుద్ధితో నిర్వహించారని గుర్తు చేశారు. అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు, ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయుడు పేద బిడ్డల అభ్యున్నతికి కృషి చేయాలని, ఆ కోవలోనే ప్రభాకర్ రావు అంకితభావంతో పనిచేశాడని కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు గన్నోజు ప్రసాద్, మండల శాఖ బాధ్యులు శ్రీనివాస్ ప్రతినిధులు చంద్రమౌళి, సంపత్, హైమావతి, లక్ష్మణరావు, భాగ్యలక్ష్మి , రజిత దేవీ, సీనియర్ ఉపాధ్యాయుడు బ్రహ్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్ నగర్‌ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

### మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్

హుజూర్ నగర్, మార్చి31 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధి అన్ని వార్డులలో ప్రజలు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానంతో పనులు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ లు తెలిపారు. మంగళవారం స్థానిక కౌండిన్య పంక్షన్ హాలో లో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి.శ్రీనివాస్ అధ్యక్షతన అభివృద్ధి పనులపై కౌన్సిలర్స్ తో సమావేశం నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో హుజూర్ నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్స్ వారి వారి వార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిల్ లో చెప్పుకున్నారు. ప్రధానంగా అన్ని వార్డులలో పారిశుధ్య పనులు, వీధిదీపాల ఏర్పాటు, మంచినీటి సరఫరా, బ్లీచింగ్ ఫౌడర్ చల్లించడం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని, వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్స్ అధికారులు మెప్మా సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.




## మహాలక్ష్మి పథకం మహిళలకు ఉపయోగకరం

తొర్రూరు, మార్చి 31 (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా స్థానిక బస్టాండ్ ఆవరణంలో డిపో మేనేజర్ పద్మావతి గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బుచ్చయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 10,000 కోట్ల రూపాయలు మిగిల్చుకున్నారని అన్నారు. ఈ మహాలక్ష్మి పథకం లో భాగంగా మహిళమనులు వివిధ దేవస్థానాలకు తీర్థయాత్రలకు, వారి యొక్క అవసరాలకు వివిధ ప్రదేశాలకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి టికెట్ డబ్బులు ఆదా చేసుకుంటున్నారన్నారు. డిఎం పద్మావతి బస్టాండ్ అవరనలో ప్రయాణికులతో మాట్లాడి వారి యొక్క సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఐ రజిత రెడ్డి, ఎస్ ఎం మల్లికార్జున్, ఏడీసీలు ,ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్యవృత్తిలో నర్సులపాత్ర కీలకం

తొర్రూరు, మార్చి 31 వాయిస్ టుడే : నర్సింగ్ వృత్తి నిష్కల్మషమైన మనసుకు, నిస్వార్థమైన సేవలకు ప్రతీక అని డీ సీ హెచ్ ఎస్ డాక్టర్ చింత రమేష్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ మిద్దె పాక హేమలత పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, ఇతర వైద్య సిబ్బంది హేమలతను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ మాట్లాడుతూ.. వైద్య రంగంలో నర్సుల కొరత తీవ్రంగా ఉందన్నారు. నర్సులు బాధ్యతగా, క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేస్తూ రోగులకు సేవలందిస్తున్నారని కొనియాడారు. వైద్య వృత్తిలో నర్సుల పాత్ర చాలా కీలకమని చెప్పారు. రోగుల సంరక్షణ, భద్రతను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మానవీకరించడంలో నర్సులు కీలకపాత్ర పోషిస్తారన్నారు. సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ హేమలత వృత్తికి హుందాతనాన్ని, గౌరవాన్ని తీసుకువచ్చేలా విధులు నిర్వహించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ శంకర్, డాక్టర్ అనిల్, వైద్యాధికారి డాక్టర్ నందనాదేవి, డాక్టర్ మీరాజ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా డాక్టర్ గోంగూర



ఖమ్మం, మార్చి 31 ( వాయిస్ టుడే ): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ఎన్నికైనందుకు పార్టీ అన్ని వర్గాల నుండి అభినందనలు అందుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో బిజెపి నిర్మాణానికి, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు అండగా ఉంటారని, వారు చేస్తున్న సామాజిక సేవలు కూడా ఇటీవల ప్రభుత్వాలు గుర్తించాయని, మిత్రులు శ్రేయోభిలాషులు పార్టీ వర్గాలు అభినందనలు తెలియజేస్తున్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**